మనకు టాలెంట్ ఉంటే ఎలా ఉన్నామన్నది ముఖ్యం కాదు

8 లో..

తెలుగు దినపత్రిక

RNI APTEL/1999/00110

# కబురు

KABURU TELUGU DAILY

సంపుటి : 23 సంచిక : 05 | మంగళవారం డిసెంబర్ 17 2024 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5


## ఇదండీ..కబురు..




ఎక్కడ దొరికారే మీరు నాకు?! అన్నయ్యతో పోటీపడి పనిచేయమంటే నువ్వుఇలా అర్థం చేసుకున్నావా?

# రాష్ట్ర ప్రభుత్వం ఏ జిల్లానూ రద్దు చేయదు



**- మంత్రి పొంగులేటి**

కబురు, హైదరాబాద్ డిసెంబర్ 16

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏ జిల్లానూ రద్దు చేయదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. పాత జిల్లాలను రద్దు చేయాలన్న ఆలోచన తమ ప్రభుత్వానికి లేదని చెప్పారు. శాసనమండలిలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం వద్దకు నిధుల కోసం తరచూ వెళ్తాయని.. వెళ్లిన ప్రతిసారీ నిధులు రావని చెప్పారు. గతంలో భారాస హయాంలో ఎన్ని నిధులు వచ్చాయో తెలుసని ఎద్దేవా చేశారు. ఇది పేదల ప్రభుత్వమని.. పేదల కోసం పని చేస్తుందని పేర్కొన్నారు.



# జాబ్ క్యాలెండర్ మేరకు నోటిఫికేషన్లు

**- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

కబురు, హైదరాబాద్ డిసెంబర్ 16

ఉద్యోగ ఖాళీలు అంచనా వేసి టీజీపీఎస్సీ ద్వారా పరీక్షల నిర్వహణ చేపడుతున్నట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. శాసన మండలిలో ఆయన మాట్లాడారు. ప్రశ్నపత్రాల లీక్, మాల్ ప్రాక్టీస్ జరగకుండా పారదర్శకంగా పరీక్షల నిర్వహణ చేపడుతున్నట్లు వివరించారు. ఉద్యోగాల భర్తీ కోసమే జాబ్ క్యాలెండర్ ప్రకటించామని.. దశలవారీగా భర్తీ చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో నియామకాలు చేపడతామన్నారు. జాబ్ క్యాలెండర్ మేరకు నోటిఫికేషన్లు విడుదల చేస్తామని పేర్కొన్నారు.రేషన్ కార్డుల లెక్కలు పొంతన లేకుండా ఉన్నాయని మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. కాకినాడ పోర్టుకు రేషన్ బియ్యం పోతోందని అనుమానాలు వ్యక్తం చేశారు. దీనికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా వాస్తవమన్నారు. ప్రజలు దొడ్డు బియ్యం తినట్లేదని.. సన్న బియ్యం ఇవ్వాలనే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు చెప్పారు.



# ఐదు ఆర్డినెన్స్‌లకు తెలంగాణ కేబినెట్ ఆమోదం

కబురు, హైదరాబాద్ డిసెంబర్ 16

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయం వేదికగా జరిగిన తెలంగాణ కేబినెట్ భేటీ ముగిసింది. ఐదు ఆర్డినెన్స్ లకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ముఖ్యంగా రైతు భరోసా పై కేబినెట్‌లో కీలకంగా చర్చించారు. ఎట్టి పరిస్థితుల్లో సంక్రాంత్రి నుంచి అందజేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అంతేకాదు.. ఆర్వోఆర్ చట్టంపైనా సుదీర్ఘంగా చర్చించారు. ఓఆర్ఆర్ పరిధిలోని 51 గ్రామ పంచాయతీలను సమీప మున్సిపాలిటీల్లో విలీనానికి ఆమోదం తెలిపారు.

# ఆ విషయం తెలిసే కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదు



కబురు, హైదరాబాద్ డిసెంబర్ 16

బీఆర్ఎస్‌పై మరోసారి ఫైరయ్యారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి. ఆ పార్టీ ఎమ్మెల్యేలను కేసీఆర్ హౌలా గాళ్లను చేస్తుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం(డిసెంబర్16)కోమటిరెడ్డి అసెంబ్లీలో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు.

'గతంలో కాంగ్రెస్ పార్టీకి ఐదుగురు ఎమ్మెల్యేలు ఉన్నప్పుడు ప్రతిపక్ష నేతగా భట్టి విక్రమార్క రోజు సభకు వచ్చారు.ఇప్పుడు 38 మంది ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ బీఆర్ఎస్ నాయకుడు కేసీఆర్ ఎందుకు సభకు రావడం లేదు?ప్రజాస్వామ్యంలో ముఖ్యమంత్రి కంటే ఎక్కువ విలువ ప్రతిపక్ష నాయకుడికి ఉంటుంది.భవిష్యత్తులో బీఆర్ఎస్ ఖతం అవుతుంది అని కేసిఆర్ ముందే తెలుసుకొని సభకు రావడం లేదు. బీఆర్ఎస్ సభలో ఎంత అరిచి గీ పెట్టినా ఉపయోగం ఉండదు'అని కోమటిరెడ్డి స్పష్టం చేశారు.

కాగా, సోమవారం అసెంబ్లీలో లగచర్ల రైతులకు బేడీలు వేసిన అంశంపై చర్చించాలని బీఆర్ఎస్ పట్టుబట్టిన విషయం తెలిసిందే. దీనికి ఒప్పుకోని ప్రభుత్వం టూరిజం పాలసీని చర్చకు పెట్టింది. దీంతో సభలో తీవ్ర గందరగోళం రేగి సభ మంగళవారానికి వాయిదా పడింది.




# బిఆర్ఎస్ ఎల్పీ ఉపనేత ఎవరు? చాన్స్ హరీశ్‌కేనా..?

- బీఏసీ మీటింగ్స్ కు హరీశ్ రావు
- సభకు వస్తున్నా వెళ్లని కేటీఆర్
- కేసీఆర్ తర్వాత ఆయనేనా..?
- ఏడాది దాటినా నియమించని గులాబీ బాస్
- ఇప్పటికే హాట్ టాపిక్ గా కేసీఆర్ గైర్హాజరు
- డిప్యూటీ లీడర్ చాన్స్ హరీశ్ కేనా..?

కబురు, హైదరాబాద్ డిసెంబర్ 16

బీఆర్ఎస్ శాసనసభా పక్ష ఉప నేత ఎవరన్నది చర్చనీయాంశంగా మారింది. కొత్త ప్రభుత్వం కొలువు దీరి ఏడాది గడిచినా గులాబీ పార్టీ ఇప్పటి వరకు ఎల్పీ డిప్యూటీ లీడర్ ను ప్రకటించలేదు. ఎల్పీ లీడర్ గా ఉన్న కేసీఆర్ బడ్జెట్ సెషన్ లో ఒక్క సారే సభకు హాజరయ్యారు. అధికార పక్షం ఎన్నిసార్లు ఆహ్వానించినా అటు వైపు చూడటం లేదు.

02

# తెలంగాణలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల




కబురు, హైదరాబాద్ డిసెంబర్ 16

తెలంగాణలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ ఖరారైంది. మార్చి 5 నుంచి 25 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు సోమవారం ఇంటర్‌బోర్డు వెల్లడించింది. ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు ప్రాక్టికల్స్ నిర్వహించనున్నారు. ఉదయం, సాయంత్రం రెండు విడతల్లో ప్రాక్టికల్స్ జరగనున్నాయి. జనవరి 29న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష జరగనుంది.

02

# పురిటి నొప్పులతోనే గ్రూప్-2 పరీక్ష రాసి..!

కబురు, బల్మూరు: డిసెంబర్ 16

నాగర్‌కర్నూల్ జిల్లాలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. పురిటి నొప్పులతోనే ఓ అభ్యర్థి గ్రూప్-2 పరీక్ష రాశారు. బల్మూరు మండలం బాణాల గ్రామానికి చెందిన రేవతి నాగర్ కర్నూల్ పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో గ్రూప్-2 పరీక్ష రాసేందుకు వెళ్లారు. పరీక్ష రాస్తున్న సమయంలోనే ఆమెకు పురిటి నొప్పులు వచ్చాయి. అప్రమత్తమైన పరీక్ష నిర్వహణ సిబ్బంది.. ఆమెను ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. అందుకు ఆమె అంగీకరించలేదు. పరీక్ష రాస్తానని చెప్పారు. ఆమె కాన్పు తేదీ ఇవాళే కావడంతో అందరూ కాస్త ఆందోళనకు గురయ్యారు.

02



# హైదరాబాద్‌లో పడిపోతున్న ఉష్ణోగ్రతలు

**- గతంల ఎన్నడూ లేనంతగా 7.1 డిగ్రీలుగా నమోదు**

కబురు, హైదరాబాద్ డిసెంబర్ 16

హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. గత ఆరేండ్లలో ఎన్నడూ లేనంతంగా కనిష్టానికి పడిపోయాయి. హెచ్‌సీయూ, మౌలాలీలో అత్యల్పంగా 7.1 డిగ్రీలు, బీహెచ్‌ఈఎల్‌లో 7.4, రాజేంద్రనగర్‌లో 8.2, గచ్చిబౌలి 9.3, వెస్ట్ మారేడుపల్లి 9.9, కుత్బుల్లాపూర్, మచ్చబొల్లారం 10.2, శివరాంపల్లి 10.3, జీడిమెట్ల 11.4, బాలానగర్ 11.5, పటాన్‌చెరు 11.7, షాపూర్‌నగర్ 11.7, లింగంపల్లి 11.8, బోయిన్‌పల్లి 11.9, బేగంపేట 12, ఆసిఫ్‌నగర్ 12, నేరెడ్‌మెట్ 12.1, లంగర్‌హౌస్ 12.2, మోండా మార్కెట్ 12.4,

మిగతాద్ది 2 లో



తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

## సంపాదకీయం



# మంచినీళ్ల కుండ

'చదువని వాడజ్ఞుండగు! చదివిన సదసద్వివేక చతురత గలుగున్ !' అంటాడు పోతన తన ఆంధ్ర మహా భాగవతంలో. చదవకపోతే ఏమీ తెలీదు, చదువుకుంటేనే మంచీ చెడుల వివేకం కలుగుతుందిబీ అందుకే, 'చదువంగ వలయు జనులకు! చదివించెద నార్యులొద్ద, చదువుము తండ్రీ!' అని ప్రహ్లాదుడికి తండ్రి హిరణ్యకశ్యపుడితో చెప్పిస్తాడు. నిజంగానే ఆ గురువుల దగ్గరి చదువేదో పూర్తికాగానే, 'చదివించిరి నను గురువులు! చదివితి ధర్మార్థ ముఖ్య శాస్త్రంబులు! నే/ జదివినవి గలవు పెక్కులు! చదువులలో మర్మ మెల్ల జదివితి తండ్రీ!' అని జవాబిస్తాడు ప్రహ్లాదుడు. కొడుకుకు కలిగిన వివేకం తండ్రి కోరుకున్నదేనా అన్నది పక్కనపెడితే, చదువనేది భిన్న ద్వారాలు తెరుస్తుందన్నది నిజం. ప్రహ్లాదుడు పుట్టు వివేకి కాబట్టి, తనకు కావాల్సిన సారాన్ని గ్రహించగలిగాడు. అందరికీ అలాంటి గుణం ఉంటుందా అందుకే, 'చదువులన్ని చదివి చాలవివేకియౌ/ కపటికెన్న నెట్లు కలుగు ముక్తి/ దాలిగుంటగుక్క తలచిన చందము' అన్నాడు వేమన. 'చదువులెల్ల చదివి సర్వజ్ఞుడై యుండి'నప్పుడు కూడా ఉండే బలహీనతలను ఎత్తిపొడిచాడు. ఆత్మసారం తెలుసుకోవడమే ముఖ్యమన్నాడు. అతడు 'బాగా చదువుకున్నవాడు' అంటే లోకాన్ని బాగా అర్థం చేసుకున్నవాడు, పరిణత స్వభావం ఉన్నవాడు, గౌరవనీయుడు, ఒక్క మాటలో వివేకి అని! వివేకం అనేది ఎన్నో గుణాలను మేళవించుకొన్న పెనుగుణమే కావొచ్చు. అయినా అదొక్కటే చాలా 'చదువది యెంతగల్గిన రసజ్ఞత యించుక చాలకున్న నా/ చదువు నిరర్థకమ్ము' అన్నాడు భాస్కర శతకకర్త మారవి వెంకయ్య. 'బదునుగ మంచి కూర నలపాకము చేసిననైన నందు నిం/పొదవెడు నుప్పులేక రుచి బుట్టగ నేర్చునటయ్య భాస్కరా!' అని ప్రశ్నించాడు. కూరకు రుచి తెచ్చే ఉప్పులాగే జీవితంలో 'యించుక' రసజ్ఞత ఉండాలి. చాలామందిలో ఆ సున్నితం, ఆ సరస హృదయం లోపించడం వల్లే సంబంధాలు బండబారుతున్నాయి. అందుకే వివేకం, రసజ్ఞతలను పెంచే చదువు ముఖ్యం. ఈ చదువు తరగతి చదువు కాదని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తరగతి గదిలోనే ఇవి అలవడితే అంతకంటే కావాల్సింది ఏముంది! ప్రపంచంలోకి దారి చూపే చదువు, ప్రపంచాన్ని చేరువ చేసే చదువు సాహిత్య రూపంలో ఉంటుంది. ఆ సాహిత్యం మంచి పుస్తకం రూపంలో హస్తభూషణమై ఉంటుంది. మనుషుల వివేకాన్ని కొలవదలిచినవాళు 'ఇప్పుడు ఏం చదువుతున్నారు ' అని అడుగుతారు. చదవడం మాత్రమే సరిపోదు, ఆ చదువుతున్నది ఏమిటి 'నీ దగ్గర ఎన్ని పుస్తకాలు ఉన్నాయన్నది విషయం కాదు, నీ దగ్గరున్న పుస్తకాలు ఎంత మంచివి అన్నదే ముఖ్యం' అంటాడు గ్రీకు తత్వవేత్త సెనెకా. మంచిని ఎలా కొలవాలి 'మనల్ని గాయపరిచే, పోటుపొడిచే పుస్తకాలే మనం చదవాలి. తల మీద ఒక్క చరుపు చరిచి మేలుకొలపకపోతే అసలంటూ ఎందుకు చదవడం' అంటాడు రచయిత ఫ్రాంజ్ కాఫ్కా. చదవడమే పెద్ద విషయం అయిన కాలంలో, దానికి ఇన్ని షరతులా అన్న ప్రశ్న రావడం సహజమే. ఎందుకంటే, 'నేషనల్ లిటరసీ ట్రస్ట్' నివేదిక ప్రకారం, భారతీయ చిన్నారుల్లో చదవడం దాదాపు సంక్షోభం స్థాయికి పడిపోయింది. 5–18 ఏళ్లవారిలో కేవలం మూడింట ఒక్కరు మాత్రమే తమ ఖాళీ సమయంలో చదవడాన్ని ఆనందిస్తామని చెప్పారు. కేవలం 20 శాతం మంది మాత్రమే, ప్రతిరోజూ ఏదో ఒకటి చదువుతున్నామని జవాబిచ్చారు. చదివే అలవాటును పెంచకపోతే, వికాసానికి దారులు మూస్తున్నట్టే! ఆధునిక తరానికి చదవడం మీద ఉత్సాహం కలిగించేలా, అయోమయ తరానికి రసజ్ఞత పెంచేలా 'హైదరాబాద్ బుక్ ఫెయిర్' డిసెంబర్ 19 నుంచి 29 వరకు పాటు కాళోజీ కళాక్షేత్రం (ఎన్టీఆర్ స్టేడియం)లో జరగనుంది. మధ్యాహ్నం పన్నెండు నుంచి రాత్రి తొమ్మిది వరకు ఇది కొనసాగుతుంది. తెలుగు, ఆంగ్లం, ఉర్దూ, హిందీలో పేరున్న భిన్న ప్రచురణకర్తలు, విక్రేతలు, రచయితల స్టాళ్లు సుమారు 350 వరకు ఏర్పాటవుతాయి. నూతన పుస్తకాల ఆవిష్కరణలు, ఉపన్యాసాలు ఉంటాయి. 1985 నుంచి జరుగుతున్న ఈ బుక్ ఫెయిర్‌ను ఈసారి పదిహేను లక్షల మంది సందర్శిస్తారని అంచనా. 'మనం అనేక పండుగలు చేసుకుంటాం. కానీ పుస్తకాల పండుగ ప్రత్యేకమైనది. పెద్ద జాతరలో మంచినీళ్ల కుండ లాంటిది బుక్ ఫెయిర్. ఏ రకమైనా కావొచ్చుగాక, అసలు పుస్తకాల వైపు రాగలిగితే మనిషికి వివేకం, వివేచన పెరుగుతాయి. జీవిత సారాన్ని అందించేదే కదా పుస్తకమంటే! 'ఏడు తరాలు' లాంటి నవలకు మనం ఎట్లా కనెక్ట్ అయ్యాం! పుస్తకాలు, అక్షరాలు లేకపోతే మనం ఎక్కడుండేవాళ్లం అందుకే ఈసారి నచ్చిన, మెచ్చిన, ప్రభావితం చేసిన పుస్తకం అంటూ పుస్తకం కేంద్రకంగా కొన్ని సెషన్లు నిర్వహిస్తున్నాం' అని చెబుతున్నారు బుక్ ఫెయిర్ అధ్యక్షుడు 'కవి' యాకూబ్. అయితే, పుస్తకాల దుకాణాల కన్నా, దగ్గర్లోని బజ్జీల బండికి గిరాకీ ఎక్కువ అనే వ్యంగ్యం మన దగ్గర ఉండనే ఉంది. అన్నింటిలాగే ఇదీ ఒక ఔటింగ్, ఒక వినోదం, బయటికి వెళ్లడానికి ఒక సాకు... లాంటి ప్రతికూల అభిప్రాయాలు ఉండనే ఉన్నాయి. ఏ వంకతో వెళ్లినా దేవుడి దగ్గరికి వెళ్లగానే భక్తిగా కళ్లు మూసుకున్నట్టు, పుస్తకం చూడగానే ఆర్తిగా చేతుల్లోకి తీసుకుంటున్నప్పుడు ఏ కారణంతో వెళ్తేనేం కాకపోతే వ్యక్తిత్వానికి సరిపడే, వివేకం – రసజ్ఞతలను పెంచే పుస్తకాలను ఎంపిక చేసుకోవడమే పెద్ద పని. దానికోసం కొంత పొల్లు కూడా చదవాల్సి రావొచ్చు. కానీ క్రమంగా ఒక ఇంట్యూషన్ వృద్ధి అవుతుంది. అదే చదువరి పరిణతి.

# హైదరాబాద్‌లో పడిపోతున్న ఉష్ణోగ్రతలు

మొదటిపేజీ తరువాయి
చందానగర్ 12.7, షేక్‌పేట 12.8, మాదాపూర్ 12.8, ముషీరాబాద్ 12.9, చాంద్రాయణగుట్ట 13, కూకట్‌పల్లి 13.1, గోల్కొండ 13.2, సఫిల్‌గూడ, హయత్‌నగర్ 13.3, ఉప్పల్ 13.4, మల్లాపూర్ 13.5, ఆదర్శనగర్ 13.5, తిరుమలగిరి, చర్లపల్లి 13.6 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రాష్ట్రంలోనే అతితక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా బేలాలో 6.3 డిగ్రీలు రికార్డయ్యాయి. నిర్మల్ జిల్లా తాంద్రలో 6.3, ఆదిలాబాద్ జిల్లా పోచర 6.4, జైనాథ్ 6.5, అర్లి (టీ) 6.6, చాప్రాల్ 6.6, సంగారెడ్డి జిల్లా సత్వార్ 6.6, వికారాబాద్‌లోని బంట్వారం 6.7, సంగారెడ్డిలోని న్యాల్కల్‌లో 6.7, ఎలిమినేడు, రాచలూరు (రంగారెడ్డి) 6.7, సిర్పూర్ యూ (ఆసిఫాబాద్) 6.7, చందనపల్లి (రంగారెడ్డి) 6.7, కోహిర్ (సంగారెడ్డి) 6.7, మర్పల్లి (వికారాబాద్) 6.8, వికారాబాద్ జిల్లాలోని నగరం (టీ), మన్నెగూడలో 6.8, నల్లవెల్లి (సంగారెడ్డి) 6.8, పోతరరెడ్డిపేట (సిద్దిపేట) 6.9, జహీరాబాద్ (సంగారెడ్డి) 6.9, మెనూర్ (కామారెడ్డి) 6.9, రాఘవపేట (జగిత్యాల) 7.3, కెరమెరి (ఆసిఫాబాద్) 7.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉత్తరాది నుంచి ఈదురుగాలులు, శీతల పవనాలు వీస్తుండటంతో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. దీంతో ప్రజలు బయటకు రావడానికి జంకుతున్నారు.

# తెలంగాణలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

మొదటిపేజీ తరువాయి
**ఇంటర్ మొదటి సంవత్సరం..**
05-03-2025 - సెకండ్ లాంగ్వేజ్ పేపర్-1
07-03-2025 - ఇంగ్లిష్ పేపర్-1
11-03-2025 - గణితం పేపర్-1ఏబీ బోటనీ పేపర్-1బీ పొలిటికల్ సైన్స్ పేపర్-1
13-03-2025 - గణితం పేపర్ -2బిబీ జువాలజీ పేపర్-1బీ హిస్టరీ పేపర్-1
17-03-2025 - ఫిజిక్స్ పేపర్-1బీ ఎకనామిక్స్ పేపర్-1
19-03-2025 - కెమిస్ట్రీ పేపర్-1బీ కామర్స్ పేపర్-1
21-03-2025 - పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-1బీ బ్రిడ్జ్ కోర్సు గణితం పేపర్-1 (బైపీసీ విద్యార్థులకు)
24-03-2025 - మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్-1బీ జాగ్రఫీ పేపర్-1

**ఇంటర్ ద్వితీయ సంవత్సరం**
06-03-2025 - సెంకడ్ లాంగ్వేజ్ పేపర్-2
10-03-2025 - ఇంగ్లిష్ పేపర్-2
12-03-2025 - గణితం పేపర్-2ఏబీ బోటనీ పేపర్-2బీ పొలిటికల్ సైన్స్ పేపర్-2
15-03-2025 - గణితం పేపర్ -2బిబీ జువాలజీ పేపర్-2బీ హిస్టరీ పేపర్-2
18-03-2025 - ఫిజిక్స్ పేపర్-2బీ ఎకనామిక్స్ పేపర్-2
20-03-2025 - కెమిస్ట్రీ పేపర్-2బీ కామర్స్ పేపర్-2
22-03-2025 - పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-2బీ బ్రిడ్జ్ కోర్సు గణితం పేపర్-2 (బైపీసీ విద్యార్థులకు)
25-03-2025 - మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్-2బీ జాగ్రఫీ పేపర్-2

# బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత ఎవరు? చాన్స్ హరీశ్‌కేనా..?

మొదటిపేజీ తరువాయి
ఇటీవల ఫాంహౌస్ కు పిలిచి పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేసిన కేసీఆర్.. సభకు మాత్రం రాలేదు. మొదటి నుంచి బీఏసీ (బిజినెస్ అడ్వయిజరీ కమిటీ) సమావేశాలకు మాజీ మంత్రి హరీశ్ రావు హాజరరవుతూ వస్తున్నారు. సభకు రెగ్యులర్ గా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వస్తున్నా.. బీఏసీ వైపు చూడటం లేదు. సాధారణంగా ఎల్పీ లీడర్ గైర్హాజరైతే శాసన సభలో ఆ పక్షం బాధ్యతనంతా డిప్యూటీ లీడర్ పర్యవేక్షిస్తారు. అయితే ఇన్ని రోజులు గడిచినా డిప్యూటీ లీడర్ ఎవరన్నది గులాబీ బాస్ తేల్చలేదు. మండలిలో శాసన సభాపక్ష నేతగా మధుసూదనాచారిని నియమించారు. ఇక్కడ కూడా ఉప నేతను నియమించలేదు. ప్రస్తుతం అసెంబ్లీ శీతాకాల సమావేశాలు సాగుతున్నాయి. ఈ సమావేశాలకు మాజీ మంత్రి , పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావు ఇద్దరూ హాజరవుతున్నారు. బీఆర్ఎస్ పక్షం సభలో అనుసరించాల్సిన వ్యూహం విషయంలో హరీశ్ రావే కీలకంగా వ్యవహరిస్తున్నారు. కీలకమైన బీఏసీ మీటింగ్ కూడా హరీశ్ రావే హాజరవుతున్నారు. ఆయన వెంట వేముల ప్రశాంత్ రెడ్డి వెళ్తున్నారు తప్ప.. కేటీఆర్ వెళ్లడం లేదు. దీంతో హరీశ్ రావే డిప్యూటీ లీడర్ గా ఉంటారా... అన్న చర్చ మొదలైంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గైర్హాజరవుతుండటంతో ఉప నేత అంశం తెరపైకి వచ్చింది. ఇవాళ జరిగిన బీఏసీ మీటింగ్ కు సైతం హరీశ్ రావే హాజరయ్యారు. కేటీఆర్ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన చేశారు. మినహా బీఏసీ మీటింగ్ కోసం వెళ్లలేదు.

**గతంలో బీఏసీకి నో పర్మిషన్**
ఫిబ్రవరి 8వ తేదీన జరిగిన అసెంబ్లీ బీఏసీ సమావేశానికి బీఆర్ఎస్ పక్షాన హాజరయ్యేందుకు యత్నించిన హరీశ్ రావు కు ఘోర పరాభవం ఎదురైంది. ఆయనను సమావేశానికి సభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అనుమతించలేదు. అప్పుడు కడియం శ్రీహరితో కలిసి హరీశ్ రావు స్పీకర్ చాంబర్ కు వెళ్లగా మంత్రి శ్రీధర్ బాబు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. స్పీకర్ ఓకే చెబితేనే వచ్చానని హరీశ్ రావు సమాధానం చెప్పగా, తాము ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని శ్రీధర్‌బాబు తేల్చి చెప్పారు. సమావేశానికి అనుమతి లేదని చెప్పగా అక్కడి నుంచి హరీశ్ రావు వెనుదిరిగారు. ఆ తర్వాత ఎప్పుడు అసెంబ్లీ సమావేశాలు జరిగినా బీఏసీ సమావేశానికి హరీశ్ రావే హాజరవుతున్నారు. అయితే ఎల్పీ నేత కేసీఆర్ అభ్యర్థన మేరకే అనుమతిస్తున్నట్టు సమాచారం.

# పురిటి నొప్పులతోనే గ్రూప్-2 పరీక్ష రాసి..!

మొదటిపేజీ తరువాయి
అయినా, ఆమె పట్టు వదలకుండా పరీక్ష రాస్తానని చెప్పడంతో.. అధికారులు ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ సంతోష్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ ఆదేశాల ప్రకారం.. పరీక్ష కేంద్రంలో 108 అత్యవసర వాహనాన్ని అందుబాటులో ఉంచారు. ప్రత్యేక వైద్య సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఆమెకు ఎప్పుడు తీవ్ర నొప్పులు వచ్చినా.. ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు అన్నీ సిద్ధంగా ఉంచారు. రేవతి భర్త, ఆమె తల్లి అందుబాటులో ఉన్నారు.

# కేటీఆర్ అరెస్టుపై పొంగులేటి కీలక కామెంట్స్

ఫార్ములా ఈ-కార్ రేస్‌పై విచారణకు గవర్నర్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. న్యాయ నిపుణుల సలహా మేరకు గవర్నర్ అనుమతి ఇచ్చారన్నారు. ఫార్ములా–ఈ రేస్‌తో వచ్చిన పెట్టుబడుల లెక్క ACB తేల్చుతుందన్నారు పొంగులేటి. ఫార్ములా–ఈ రేస్ అవకతవకలపై కేబినెట్ చర్చించిందని.. ఈ కేసులో అధికారులు విచారణ ఎదుర్కోవాల్సిదేనన్నారు. కేటీఆర్‌ను విచారించేందుకు అనుమతి ఇప్పటికే లభించిందని అరెస్ట్ చేస్తారో లేదో తెలియదని.. చట్టం తనపని తాను చేసుకుంటూ పోతుందన్నారు మంత్రి పొంగులేటి. విచారణకు గవర్నర్ అనుమతి ఇస్తూ జారీ చేసిన ఫైల్‌ను సోమవారం రాత్రి, లేదా మంగళవారం సీఎస్.. ఏసీబీకి పంపిస్తారని చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అమరావతిలో వరదల వల్ల ఏపీకి పెట్టుబడులు వెళ్లే పరిస్థితి లేదన్నారు. వరదల వల్ల ఏపీలో పెట్టుబడులు పెట్టే వారికి భయం పట్టుకుందన్నారు. చంద్రబాబు రాగానే



రియల్ ఎస్టేట్ అమరావతికి పోతుంది అనేది ప్రచారం మాత్రమేనన్నారు మంత్రి. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పడిపోలేదని.. హైదరాబాద్, బెంగళూరుకు ఇన్వెస్టర్లు వస్తున్నారన్నారు. చిట్‌చాట్‌లో మంత్రి చేసిన ఈ వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ విమర్శలకు కౌంటర్ ఇచ్చారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి. అప్పులపై బీఆర్ఎస్ నిజాలు తెలుసుకోవాలని సూచించారు. కార్పొరేషన్ పేరుతో చేసే అప్పులు సైతం ప్రభుత్వం ఖాతాలోకి వస్తాయన్న విషయం కేటీఆర్ తెలుసుకోవాలన్నారు. BRS నేతలు మొత్తం లెక్కలు బయటపెట్టాలని.. తెలంగాణకు రూ.7.2 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని పొంగులేటి క్లారిటీ ఇచ్చారు. అసెంబ్లీలో ఎవరి పాత్ర వారిదేనని, ప్రివిలేజ్ మోషన్ ఇవ్వడం వాళ్ల హక్కు అన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి. కేసీఆర్ అసెంబ్లీకి రాకుండా కొసరుతో కొట్లాడుతున్నారని విమర్శించారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఆయనతో వ్యక్తిగతంగా కూర్చొని మాట్లాడాలనే కోరిక ఉందన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలనపై ఎలాంటి వ్యతిరేకత లేదని.. వైఎస్ఆర్ సమయంలోనూ ఇలానే ప్రచారం జరిగిందన్నారు. అదానీ విషయంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ పాలసీనే రాష్ట్రంలో అమలు జరుగుతుందన్నారు.

# లోక్ అదాలత్ లో 513 కేసులు పరిష్కారం

కబురు న్యూస్, బాన్సువాడ, డిసెంబర్ 16

బాన్సువాడ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో 513 సివిల్, క్రిమినల్ కేసులకు పరిష్కారం చేసినట్లు జడ్జి టిఎస్పి భార్గవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీమార్గమే రాజ మార్గం అని కేసులు నమోదు చేసుకోవడం ద్వారా డబ్బుతోపాటు సమయం వృధా అవుతుందని, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చట్టాన్ని ఎవరు చేతిలోకి తీసుకున్న న్యాయ పరిధిలో శిక్షింపబడతారన్నారు.

# జిల్లాస్థాయి సీఎం కప్ కుస్తీ పోటీలను ప్రారంభించిన కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్



– క్రీడాకారులను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం.. కార్పొరేషన్ చైర్మన్

కబురు న్యూస్, బాన్సువాడ, డిసెంబర్ 16



బాన్సువాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సోమవారం జిల్లా స్థాయి సీఎం కప్ కుస్తీ పోటీలను రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో ముఖ్యమని భావించి క్రీడాకారులకు మెరుగైన వసతులు సౌకర్యాలు కల్పించడానికి 200 కోట్లు బడ్జెట్లో కల్పించడం జరిగిందన్నారు. గ్రామీణ స్థాయి క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడి జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిడి వెంకట్, మున్నూరు కాపు సంఘ నాయకులు మామిండ్ల అంజయ్య, ఆకుల శ్రీనివాస్, పీఈటీలు కాశిరాం, అనిల్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు.. కోర్ట్ జడ్జి టిఎస్పి భార్గవి



కబురు న్యూస్, బాన్సువాడ, డిసెంబర్ 16

మత్తు పదార్థాలకు బానిసై యువత ప్రజలు తమ అందమైన జీవితాన్ని భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోర్ట్ జడ్జి టిఎస్పి భార్గవి అన్నారు. శనివారం బాన్సువాడ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మద్యానికి బానిసవ్వడం వల్ల అనారోగ్యానికి గురికావడమే కాకుండా తమ కుటుంబాలను నష్టపరిచిన వారవుతారని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ మండల అశోక్, రూరల్ సీఐ రాజేష్, న్యాయవాదులు రమాకాంత్ రావు, ఖలీల్, మొగులయ్య, అజీమ్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బోధన్ ఉమ్మడి మండలాల మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు...

కబురు న్యూస్,బోధన్ డిసెంబర్ 16..




బోధన్ ఉమ్మడి మండలాలకు చెందిన మాజీ సర్పంచులను బోధన్ రూరల్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. సోమవారం ఉదయం బోధన్ రూరల్ పోలీసులు అరెస్టు చేసి ఠాణాకు తరలించడంపై బోధన్,సాలూర మండలాలకు చెందిన మాజీ సర్పంచులు మండిపడ్డారు. తమ ఆస్తులు, బంగారం తాకట్టుపెట్టి గ్రామాలలో అభివృద్ధి పనులు చేపడితే బిల్లులు చెల్లించకకపోగా తమను అక్రమంగా అరెస్టు చేయడం దారుణమన్నారు. వెంటనే బకాయి బిల్లులను చెల్లించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. తాజా మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షులు కోర్వ గంగాధర్, రవుభా గంగాధర్, చింతం నాగయ్య, సిర్ప సుదర్శన్, తారాచంద్, సుదర్శన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మున్నూరు కాపులు సామాజికంగా రాజకీయంగా ఎదగాలి.. కార్పొరేషన్ చైర్మన్ కాసుల





కబురు న్యూస్ బిచ్కుంద, డిసెంబర్ 16



మున్నూరు కాపులు రాజకీయంగా సామాజికంగా సమాజంలో ఉన్నత స్థానానికి ఎదిగి తమకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకోవాలని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు సోమవారం బిచ్కుంద మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘ భవనంలో నిర్వహించిన మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనానికి రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపులు వ్యవసాయాన్ని నమ్ముకుని జీవిస్తూ ఇతరులకు సాయం చేసే గుణం ఉన్న గొప్ప మనసున్న మున్నూరు కాపులన్నారు. మున్నూరు కాపులు విద్యాపరంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని సమాజంలో తమకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకోవాలన్నారు. మున్నూరు కాపు పేద విద్యార్థుల కోసం మనమందరం ఐక్యమత్యంతో ఉండి వారిని విద్యారంగంలో మరింత ముందుకు తీసుకువెళ్దామన్నారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజును మున్నూరు కాపులు శాలువా జ్ఞాపకతో ఘనంగా సత్కరించారు..ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు రాష్ట్ర నాయకులు మామిండ్ల అంజయ్య, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దఫేదర్ రాజు,జిల్లా అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ , ఉగ్గె శ్రీనివాస్,బండివార్ విజయ్, ప్రదీప్ పటేల్, అస్పత్వార్ వినోద్, యూత్ జిల్లా అధ్యక్షులు కాసుల రోహిత్,మాజీ జడ్పీటీసీ రాజు,నాగనాథ్, విజయ్, సోపాన్,తదితరులు నాయకులూ పాల్గొన్నారు

# గ్రామ పంచాయతీ కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలి

– టీయూసీఐ నాయకుల డిమాండ్...

కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,డిసెంబర్ 16 :



తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్(టీయూసీఐ)ఆధ్వర్యంలో నిజామాబాద్ రూరల్ ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి,ఎంపీడీవో కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు మామిడాల వెంకటి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీలలో సుమారు 60 వేల మంది మల్టీపర్పస్ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న జీపీ కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెరుగుతున్నా ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగడం లేదన్నారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, జీవో 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని రెండవ పిఆర్సి లో కార్మికులను చేర్చి వేతనాలు ఇవ్వాలని,ప్రతినెల మొదటి తేదీన జీతాలు ఇవ్వడానికి ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించాలని,గ్రీన్ ఛానల్ ద్వారా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ప్రకారం గ్రామపంచాయతీ వర్కర్ల మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని,కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. ఇందిరమ్మ గృహాలు,డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో జీపీ కార్మికులకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కార్మికులందరికీ పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రతి నెల శానిటేషన్ వస్తువులు,భద్రతా పరికరాలు ఇవ్వాలన్నారు. రోజుకు 8 గంటలే పని చేయించాలన్నారు. ప్రతి ఆదివారం సెలవు ఇవ్వాలని,పంచాయతీ సెక్రెటరీ,సర్పంచుల వేధింపులు ఆపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీ కార్మికులు జేఏసీ నిర్ణయం మేరకు ఉద్యమ బాట పడతారని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎఐకెఎంఎస్,జిల్లా అధ్యక్షులు సిహెచ్ సాయన్న,జీపీ కార్మికులు అబ్దుల్,నరసయ్య,మధు ,లచ్చన్న, ఒడ్డన్న,పోసాని,తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ కేసుల పరిష్కారంలో జిల్లా 5వ స్థానం

– ఇంచార్జీ పోలీస్ కమీషనర్ వెల్లడి...

కబురు న్యూస్,నిజామాబాద్,డిసెంబర్ 16 :



సైబర్ క్రైమ్ కేసులను జాతీయ లోక్ అధాలత్ ద్వారా సత్వర పరిష్కారంలో రాష్ట్ర స్థాయిలో నిజామాబాద్ జిల్లాకు 5వ స్థానంలో నిలిచిందని ఇంచార్జి పోలీస్ కమిషనర్ సింధూశర్మ అన్నారు.నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలో సైబర్ క్రైమ్ కేసులు గత కొంత కాలంగా పరిష్కారం కాకుండా కోర్టులలో, బ్యాంక్ లలో అపరిస్కృతంగాఉన్నాయని,ఇలాంటి 174 కేసులలో మొత్తం రూ? 71,52,505-00 లను ఇప్పించడానికి నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కారమయ్యాయన్నారు. వివిధ బ్యాంక్ లలో హెూల్డ్ అయి ఉన్న డబ్బులను జాతీయ లోక్ అదాలత్ ద్వారా ఫిర్యాదుదారులకు వారి డబ్బులను ఇప్పించడానికి ఉత్తర్వులను జారీ చేయడం జరిగిందన్నారు. 25వేల కన్నా ఎక్కువ నష్టపోయిన 131 కేసులలో రూ.67,00221, 25 వేల కన్నా తక్కువ నష్టపోయిన 43 కేసులలో రూ.4,52,284, కోర్టులో ఫైల్ చేసిన మొత్తం 174 కేసులలో 71,52,505 రూపాయలు ఉన్నాయన్నారు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఫిర్యాదు దారులకు పోలీసుల యొక్క కృషి వలన వివిధ బ్యాంకులలో హెూల్డ్ అయిన బాధితుల డబ్బులను ఇప్పించడం కోసం ఎలాంటి ఆటంకాలు లేకుండా తగు చర్యలు తీసుకుని జాతీయ లోక్ అదాలత్ ద్వారా వివిధ రకాల సైబర్ నేరాలలో మోసపోయిన బాధితులకు పరిష్కరించడం జరిగిందన్నారు. రాష్ట్రస్థాయిలో నిజామాబాద్ జిల్లాకు సైబర్ క్రైమ్ కేసులలో సత్వర పరిష్కారం చేయడం వలన ఐదవ స్థానం వచ్చిందన్నారు.

# ఏబీవీపీ మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ

కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,డిసెంబర్ 16 :




ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇందూర్ విభాగ్ ప్రముఖ్ రెంజర్ల నరేశ్ మాట్లాడుతూ,అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ప్రపంచంలోనే అతిపెద్ద స్టూడెంట్ ఆర్గనైజేషన్ అన్నారు. వ్యక్తి నిర్మాణం ద్వారానే జాతీయ పునర్నిర్మాణం సాధ్యం అనే ఉద్దేశంతో పనిచేస్తున్న విద్యార్థి సంఘమని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఎన్నో విద్యార్థి,సామాజిక ఉద్యమాలను నిర్మించి విజయ తీరాలకు చేర్చిందన్నారు. విద్యార్థులు ఈనెల 23 నుంచి 25వ తేదీ వరకు సిద్దిపేటలో నిర్వహించనున్న 43వ రాష్ట్ర మహాసభల్లో పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇందూరు విభాగ్ సంఘటన మంత్రి రాజశేఖర్,జాతీయ కార్యవర్గ సభ్యుడు బి శివకుమార్ ,ఇందూర్ విభాగ్ కన్వీనర్ శశి,నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్,ఇందూర్ జిల్లా ప్రముఖ్ ఈశ్వర్,కామారెడ్డి జిల్లా ప్రముఖ్ గిరి,నగర అధ్యక్షుడు గొడుగు వెంకట కృష్ణ, ఏబీవీపీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# బాపూజీ వచనాలయ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన మీసాల సుధాకర్ రావు

కబురు న్యూస్,నిజామాబాద్, డిసెంబర్ 16 :

నిజామాబాదు నగరంలోని బాపూజీ వచనలయ కార్యదర్శి గా సోమవారం మీసాల సుధాకర్ రావు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా వచనాలయ అధ్యక్షులు గడ్డం భక్తవత్సలం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం నికి ముఖ్య అతిథిగా ఉర్దూ అకాడమి చేర్మెన్ తాహేర్ బిన్ హందన్ హాజరై మాట్లాడుతూ మీసాల సుధాకర్ రావుది చిన్నపాటి నుంచి కష్టపడే తత్వం అన్నారు. రాజకీయాల కు అతితంగా అందరితో కల్పుకొని వెళ్లే మనసత్వం అన్నారు. ఈ యొక్క వచనాలయం లో అనేక సంవత్సరాల నుండి సభ్యుడిగా సేవ చేయడం జరిగుతుంది అన్నారు. కార్యదర్శి గా బాధ్యత లు స్వీకరించడం మాకు ఆనందంగా ఉందన్నారు. సుధాకర్ తో మేము ఎపుడు మాట్లాడిన



ఈ సంస్థ కు మీ సహకారం ఉండాలని కోరే వాడని అన్నారు. అదే విదంగా కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరు కష్టపడి నూతన భవనన్ని పూర్తి చేయాలనీ అన్నారు. తెలంగాణ లో నే నిజామాబాదు నగరానికి ఈ లైబ్రరీతో పేరు తీసుకోని రావాలని అకాడమీ చెర్మన్ తాహేర్ బిన్ హందన్ కోరారు. అదే విదంగా నూడా చైర్మెన్ కేశ వేణు,రైతు సంక్షేమ కమిటీ సభ్యులు గడుగు గంగాధర్,జిల్లా గ్రంధాలయ చేర్మెన్ అంత రెడ్డి రాజా రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసి శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమం లో కోశాధికారి బి గంగాధర్ రావు,ఉపాధ్యక్షులు భవంతి దేవిదాస్,బోగ అశోక్,మాజీ అధ్యక్షులు బంటు రాజేశ్వర్,మాజీ కార్యదర్శి బద్దూరి బాలకృష్ణ,దిగంబర్ పవర్,గంగారెడ్డి,సంయుక్త కార్యదర్శిలు సాంబయ్య,పెంట దత్తాత్రి,సభ్యులు లక్కం రెడ్డి,అరేట్టి లక్ష్మి నారాయణ,మహమ్మద్ ఖాయ్యుమ్,ప్రతాప్ రుద్ర,ఆమంద్ విజయ్,పాటి అనిల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ బోధన్ పట్టణ అధ్యక్షులుగా శ్రీరామ్...

కబురు న్యూస్,బోధన్ డిసెంబర్16..



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ బోధన్ పట్టణ అధ్యక్షులుగా అడ్లూరి శ్రీరామ్ ఎన్నికయ్యారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఇందూర్ విభాగ్ అభ్యాస కార్యక్రమం డిసెంబర్ 14,15 తేదీలలో ఎస్ఎస్ఆర్ డిస్కవరీ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోధన్ పట్టణానికి చెందిన అడ్లూరి శ్రీరామ్ ను అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ బోధన్ పట్టణ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అడ్లూరి శ్రీరామ్ 2001 సంవత్సరం నుండి ఏబీవీపీ కార్యకర్త పనిచేశారు. గతంలో ఏబీవీపీ ఇంజనీరింగ్ విద్యార్థులకు నిర్వహించే సృజన టెక్నో ఫస్ట్ ను ఉస్మానియా యూనివర్సిటీ లో విజయవంతంగా 4 ఏళ్ల పాటు నిర్వహించి, ఏబీవీపీ రాష్ట్ర స్థాయి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఎంటెక్ మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన శ్రీరామ్ ప్రస్తుతం నవీపేట్ ప్రభుత్వ పాల్ టెక్నిక్ కళాశాలలో లెక్చరర్ గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ పట్టణంలో ఏబీవీపీ బలోపేతం కోసం తన శాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు. తనకు భాద్యతలు అప్పగించిన ఏబీవీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం కప్ పోటీలతో వెలుగులోకి క్రీడాకారులు....

**... జిల్లా క్రీడాకారులు రాష్ట్ర పోటీల్లో సత్తా చాటాలి.**

**... సీఎం కప్ 2024 జిల్లా స్థాయి పోటీల ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**.... అట్టహాసంగా ప్రారంభమైన సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలు.**

కబురు న్యూస్, కరీంనగర్ డిసెంబర్ 16

చీఫ్ మినిస్టర్స్ కప్ 2024 పోటీలతో గ్రామీణ ప్రాంతాల్లోని మెరికల్ లాంటి ఎందరో క్రీడాకారులు వేలుగులోకి వస్తారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో సోమవారం ప్రారంభమైన జిల్లాస్థాయి సీఎం కప్ పోటీలను ఆమె లాంఛనంగా ప్రారంభించారు. అంతకు ముందు ఆమె జ్యోతి ప్రజల చేసి, ఒలంపిక్ క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి, క్రీడాజ్యోతిని వెలిగించి, గాలిలో బేలూన్ లను వదిలిపెట్టి పోటీలను ప్రారంభించి మాట్లాడారు. గ్రామస్థాయి నుంచి ప్రారంభించిన సీఎం కప్ పోటీలకు క్రీడాకారుల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. క్రీడాకారులు సీఎం కప్ పోటీలను సద్వినియోగం చేసుకొని రాణించాలన్నారు. రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీల్లో జిల్లా జట్లు అద్వితీయ ప్రతిభ కనబరిచి చాంపియన్గా ఎదిగి జిల్లా పేరును నిలుపాలని సూచించారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు



పెద్ద పీట వేస్తున్నదని అందులో భాగంగానే సీఎం కప్ క్రీడలను పంచాయితీ స్థాయి నుంచి నిర్వహించడం గర్వకారణమన్నారు. గ్రామం నుంచి ప్రపంచానికి విజేతల రూపకల్పన అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా క్రీడలను నిర్వహిస్తుందన్నారు. త్వరలోనే క్రీడా రంగాన్ని అభివృద్ధి పరిచేందుకు నూతన క్రీడా పాలసీని సైతం రూపొందిస్తున్నట్లు తెలిపారు. కరీంనగర్ డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కోకో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, జూడో, బేస్ బాల్, అర్చరి పోటీల్లో తొలి రోజున నిర్వహించగా సుమారు 2000 మందికి పైగా క్రీడాకారులు హాజరైనట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో రాణించిన క్రీడాకారులను జిల్లా జట్లకు ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో క్రీడలకు తలమానికంగా కరీంనగర్ జిల్లా నిలుస్తుందన్నారు. సీఎం కప్ క్రీడల్లో రాణించిన వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం కలెక్టర్ రన్నింగ్ పోటీలను జండా ఊపి ప్రారంభించారు. కోకో క్రీడాకారులను పరిచయం చేసుకొని కోకో పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, స్థానిక కార్పొరేటర్ సర్దార్ రవీందర్ సింగ్, ఒలంపిక్ సంఘం అధ్యక్షులు నందలి మహిపాల్, ఉపాధ్యక్షులు తుమ్మల రమేష్ రెడ్డి, కోశాధికారి నాగిరెడ్డి సిద్ధారెడ్డి, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి వేణుగోపాల్, పేట అధ్యక్ష కార్యదర్శులు అంతడుపుల శ్రీనివాస్, ఎండి యూనిస్ పాషా, సొల్లు సారయ్య, అంతటి శంకరయ్య, ఎస్ సారయ్య వివిధ క్రీడా సంఘాల బాధ్యులు, క్రీడాకారులు వ్యాయామ ఉపాధ్యాయులు కోచులు మేనేజర్లు మండల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు ఆకతాయిలకు 2రోజుల జైలు శిక్ష.



కబురు న్యూస్,బోధన్ డిసెంబర్16..

బోధన్ పట్టణంలో ఇద్దరు ఆకతాయిలకు బోధన్ సెకండ్ క్లాస్ జడ్జి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు పట్టణ సిఐ వెంకటనారాయణ తెలిపారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో ఆకతాయిగా తిరుగుతూ పలువురుని ఇబ్బందులకు గురి చేసిన వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించడంతో ఇరువురికి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన ఇరువురిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించడం జరిగిందన్నారు. విచారణ చేపట్టిన న్యాయమూర్తి ఇద్దరికి కమ్యూనిటీ సర్వీస్ పనిష్మెంట్ ఇచ్చారని అన్నారు. ఎవరైనా వ్యక్తులు అల్లర్లకు పాల్పడిన, బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పట్టణ సీఐ వెంకటనారాయణ హెచ్చరించారు.

# డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన -మున్సిపల్ చైర్మన్ Nc రాజమౌళి గుప్త-

కబురు న్యూస్, గజ్వేల్ డిసెంబర్ 16,

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ %సీఎ% రాజమౌళి గుప్త.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూజీడి లోని భాగమైన ఎస్ టి పి ను సందర్శించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తూ ట్రీట్మెంట్ ప్లాంటును పరిశీలించబడినది.డంపింగ్ యార్డ్ ను పరిశీలించి మున్సిపాలిటీ చెత్తను తడి చెత్త పొడి చెత్త వేరు చేసే విధానాలను పరిశీలించి అవసరమైన సూచన చేసినారు.డంపింగ్ యార్డ్ ఆవరణ లోని నాటిన ప్రతి చెట్టును కాపాడాలని సూచించారు.డంపింగ్ యార్డ్ అవరణ



మొత్తం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు.డంపింగ్ యార్డ్ లోని కాంపౌండ్ వాల్ చుట్టు వేసిన కలర్ పెయింటింగ్ సందేశత్మక చిత్రాలను పరిశీలించడం జరిగింది.ప్రతినిత్యం పట్టణంలో సెప్టిక్ ట్యాంక్ ద్వారా స్వీకరించే మాలవిసర్జన శు ద్ధికరణ ఎఫ్ ఎస్ టి పి ప్లాంటును పరిశీలించి అవసరమగు అన్ని సలహాలు సూచనలు చేయడం జరిగింది గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్ రోడ్ కు ఏర్పాటు చేసే ఇనుప స్వాగత గేటు పనులను వెంటనే ప్రారంభించి, పూర్తి చేయాలని సూచించడం జరిగింది.వారి వెంట మున్సిపల్ ఎఇ, మహేష్, వర్క్ ఇన్స్పెక్టర్ సంతోష్, సిబ్బంది శీను, తదితరులు ఉన్నారు.

# గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన అదనపు పోలీస్ కమీషనర్



కబురు న్యూస్,నిజామాబాద్,డిసెంబర్ 16 :

గ్రూప్-2 మూడవ సేషన్స్ పరీక్ష నేపద్యంలో నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమీషనర్ సి. హెచ్. సింధూశర్మ ఆదేశానుసారంగా అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్) బస్వారెడ్డి ఆధ్వర్యంలో వివిధ కళాశాలలలో ఏర్పాటు చేయబడిన పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. అక్కడ విధులలో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. 63 పరీక్షా కేంద్రాలలో ప్రశాంతంగా ఈ పరీక్ష కొనసాగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 బి.ఎన్.ఎస్.ఎస్ (144 సెక్షన్ ) ను అమలు చేస్తూ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అదనపు పోలీస్ కమీషనర్ (ఎ.ఆర్)శంకర్ నాయక్ ఎ.సి.పిలు,సి.ఐలు,ఎస్.ఐలు,సిబ్బంది విధి నిర్వహణలో పాల్గొన్నారు.

# వెలిచాల జగపతిరావుపై గ్రూప్ 2లో ప్రశ్నలు..

కబురు న్యూస్, కరీంనగర్ డిసెంబర్ 16 :

జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యే, మలిదశ తెలంగాణ ఉద్యమ నేత వెలిచాల జగపతి రావు పేరు మీద గ్రూప్ 2లో రెండు ప్రశ్నలు వచ్చాయి. నాలుగో పేపర్ లో 52వ ప్రశ్నగా 'ఎవరి ఆధ్వర్యంలో 'తెలంగాణ శాసన సభ్యుల ఫోరం' ఏర్పడింది అని ప్రశ్న అడిగారు. తెలంగాణ ఏర్పాటు చేయాలనే డిమాండ్ తో 1992లో వెలిచాల జగపతిరావు కన్వీనర్ గా, జానారెడ్డి చైర్మన్ గా తెలంగాణ శాసన సభ్యుల ఫోరాన్ని ఏర్పాటు చేసి అన్ని పార్టీలకు చెందిన 92 మంది ఎమ్మెల్యేల సంతకాలతో అప్పటి ప్రధాని పీవీ నర్సింహారావుకు వినపతిపత్రం సమర్పించారు. అలాగే 55వ ప్రశ్నగా 'వెలిచాల జగపతి రావుకు సంబంధించి కింది వ్యాఖ్యలను పరిగణించండి.' అనే ప్రశ్న ఇచ్చారు. 1989 లో ఆయన కరీంనగర్ లో తెలంగాణపై మూడు రోజుల సదస్సు నిర్వహించడం, దుశర్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన జల సాధన సమితి ఉద్యమంలో చురుగ్గా పాల్గొనడం ఆయనకు సంబంధించి వ్యాఖ్యల్లో సరైనవని ఆయన కుమారుడు, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇన్ చార్జీ వెలిచాల రాజేందర్ రావు వెల్లడించారు. 1989లో తెలంగాణ ఆవశ్యకతపై మూడు రోజుల సదస్సు నిర్వహించి మలిదశ ఉద్యమానికి తన తండ్రి అంకురార్పణ చేశారని గుర్తు చేశారు. గ్రూప్ 2లో ప్రశ్నలు ఇవ్వడం ద్వారా తన తండ్రి త్యాగాన్ని, ఆయన పోరాట చరిత్రను ఈ తరానికి తెలియజేసినందుకు టీజీపీఎస్సీ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



# పరీక్షా సమయానికే గంట ముందే కేంద్రానికి చేరుకోవాలి

కబురు న్యూస్, సిద్దిపేట డిసెంబర్ 16,

డీఈడీ (డిప్లమా ఎలిమెంటరీ ఎడ్యుకేషన్) మొదటి సంవత్సరం పరీక్షలు సిద్దిపేట ప్రభుత్వ హై స్కూల్ మెదక్ రోడ్ సిద్దిపేట కేంద్రంలో ఉన్నందున 163 %దీచీూా%/2023 (144 సెక్షన్) విధించడం జరిగింది సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ తేదీ: 18-12 నుండి 24-12-2024 వరకు డిఈడి (డిప్లమా ఎలిమెంటరీ ఎడ్యుకేషన్) మొదటి సంవత్సరం, పరీక్షలు సిద్దిపేట ప్రభుత్వ హై స్కూల్ మెదక్ రోడ్ సిద్దిపేట కేంద్రంలో పరీక్షలు ఉన్నందున పరీక్ష కేంద్రం వద్ద %దీచీూా%163/144 సెక్షన్ విదించనైనది, తేది 18-12-2024 నుండి 24-12-2024 వరకు ఉదయం 0600 నుండి సాయంత్రం 4:00 గం: వరకు అమల్లో ఉంటుంది. మరియు పరీక్ష కేంద్రం నుండి సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలని, మరియు పరీక్ష సెంటర్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని, మరియు పరీక్షలకు భద్రతా ఏర్పాటు చేశాము, పోలీస్ అధికారులు పరిక్ష సమయంలో పెట్రోలింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ పరీక్షా సమయానికే గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కమిషనర్ డాక్టర్ బి అనురాధ సూచించారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన సమీర్ ఈర్షాద్..

కబురు న్యూస్, గజ్వేల్ డిసెంబర్ 16.

గజ్వేల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపధ్యక్షుడిగా ఎన్నికైన సమీర్ ఈర్షాద్ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిశారు. అనంతరం మంత్రి వారిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడి గజ్వేల్ నియోజకవర్గంలో అన్ని స్థానాలు కైవసం చేసుకునే విధంగా పనిచేయాలన్నారు.అనంతరం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సమీర్ ఈర్షద్ మాట్లాడుతూ.. తనకు ఓట్లు వేసి గెలిపించిన యువతకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు శ్రేయోభిలాషులకు, స్నేహితూలకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.గజ్వేల్ నియోజకవర్గ యువతకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని రాబోవు ఎన్నికలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం తనవంతు కృషి చేస్తానని చెప్పారు.గజ్వేల్ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేందుకు ప్రయత్నిస్తామని, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి

# పని గంటలు పెంచుతూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి : ఎపిఎ జి.యం.

**కబురు న్యూస్, రామగిరి ప్రతినిధి డిసెంబర్ 16**



పని గంటలు పెంచుతూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వేంకటేశ్వర్లు అన్నారు.
సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా అడ్రియాల లాంగ్ వాల్ గని నందు సోమవారం నిర్వహించిన అవగాహణ కార్యక్రమాన్ని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వేంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, పని గంటలు పెంచుతూ భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించాలని అన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, కావున ఎవరి స్థాయిలో వారు సాధ్యమైనంత వరకు వ్యయాన్ని తగ్గించుకోవాలని కోరారు. అంతే కాకుండా నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ, అంకిత భావంతో పని చేయాలని అన్నారు. భద్రత పట్ల అశ్రద్ధ వహించకుండా అధికారులు, సూపర్వైజర్లు సంబంధిత ఉద్యోగులకు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి సక్రమంగా పని చేస్తూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఏ ఇతర ప్రభుత్వ సంస్థలో లేని విధంగా సింగరేణి సంస్థలో ఉద్యోగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కావున ఉద్యోగులందరూ దీనిని గమనించి, సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సంస్థను మరింత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. ఈ సమావేశంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి రూపొందించిన ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా సంస్థ అభివృద్ధికి సంబంధించి పలువురు ఉద్యోగులు ఇచ్చినటువంటి సలహాలు, సూచనలను సంబంధిత అధికారులు స్వీకరించారు.
కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు,ఎస్వోటుజియం బండి సత్యనారాయణ, ఫైనాన్స్ ఎజియం పి.శ్రీనివాసులు, ఐఈ డిజియం కె.చంద్రశేఖర్, ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి గుర్రం శ్రీహరి, ఇంచార్జ్ మేనేజర్ యం.రమేష్, సీనియర్ పి.ఓ మతీన్ హుస్సేన్, అధికారులు ఎల్.రవిచంద్ర, విక్రమ్, పిట్ సెక్రెటరిలు గంగాధర్, కొమురయ్య, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఉన్న పెండింగ్ ఉద్యోగాలను పరిష్కరించాలి.

**కబురు న్యూస్, రామగిరి ప్రతినిధి డిసెంబర్ 16.**



సింగరేణి కంపెనీలో పెండింగ్లో ఉన్న విజిలెన్స్ డిపెండెంట్ ఉద్యోగాలు పరిష్కరించాలి కేంద్రమంత్రి బొగ్గు గని శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకుపోతాం అని
రామగిరి మండలం సెంటనరి కాలనీలో బిజెపి అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సింగరేణిలో పెండింగ్లో ఉన్న విజిలెన్స్ కేసులో పరిష్కరించాలని లేనిపక్షంలో వీరందరిని తీసుకుని కేంద్రమంత్రి దృష్టికి తీసుకువెళ్తామని కొన్ని సంవత్సరాలుగా కార్మిక కుటుంబాలు రోడ్డు మీద పడుతున్న కూడా సింగరేణి కంపెనీ వీరుని పట్టించుకోకపోవడం బాధాకరం గత కొన్ని సంవత్సరాలుగా ఉద్యోగాలు లేక కుటుంబాలు రెక్క ఆడితే కానీ డొక్కాడని పరిస్థితికి వచ్చాయి అయినా కూడా సింగరేణి అధికారులు కార్మికుల గోడు వినడం లేదు కుమారుని కు లేక అల్లుడికో కూతురుకు ఉద్యోగమిద్దామనుకొని మెడికల్ అన్ ఫిట్ అయిన తర్వాత కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగం ఇవ్వమంటే సింగరేణి కంపెనీ మీ పేర్లు తప్పు ఉన్నాయని మీ కులాలు వేరు ఉన్నాయని వారిని ఇబ్బంది చేస్తూ ఉద్యోగం ఇవ్వడం లేదు మరియు లేనిపక్షంలో 25 లక్షల రూపాయలు కూడా ఇవ్వకుండా కార్మిక కుటుంబాలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి సింగరేణి యాజమాన్యం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అధికారుల తీరు మారడం లేదు గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ విజిలెన్స్ కేసులో పరిష్కరించాలని చెప్పినా కూడా వాళ్లు మాట వినలేదు. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఐ ఎన్ టి సి నాయకులు కూడా ఈ యొక్క సమస్యను పరిష్కరించడం లేదు వీరి సమస్యను పరిష్కరించకపోతే విజిలెన్స్ కేసులో ఉన్న కార్మిక కుటుంబ సభ్యులందరిని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దగ్గరకు తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలాగా చూస్తాం అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బిజెపి మొలుమూరి శ్రీనివాస్ బిజెపి సీనియర్ నాయకులు మెరుగు శ్రీకాంత్ కందుల రమేష్ అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

# హుజురాబాద్ డివిజన్ టాప్ లైఫ్ మిత్ర ఆర్ డి క్లబ్ మెంబర్ కొత్తగట్టు శ్రీనివాస్ కి ఘన సన్మానం - తెలంగాణ రీజనల్ మేనేజర్ వంశీధర్ రెడ్డి .....

**కబురు న్యూస్, ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 16....**





ఎస్బిఐ లైఫ్ లో పాలసీలు చేస్తున్న వారికి సేవలు అందించడంలో మిగతా కంపెనీల కన్నా ఎస్బిఐ లైఫ్ ముందుందని తెలంగాణ రాష్ట్రంలోనే హుజురాబాద్ ఎస్బిఐ లైఫ్ బ్రాంచ్ సుమారు నాలుగు కోట్ల వ్యాపారం చేసి ముందుందని తెలంగాణ రీజినల్ మేనేజర్ పి వంశీధర్ రెడ్డి అన్నారు, సోమవారం హుజరాబాద్ పట్టణంలోని ఎస్బిఐ లైఫ్ కార్యాలయంలో డివిజన్ టాప్ లైఫ్ మిత్ర మరియు వియత్నం ఫారిన్ ట్రిప్ అర్హత సాధించిన కొత్తగట్టు శ్రీనివాస్ కు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని మాచినపల్లి గ్రామానికి చెందిన కొత్తగట్టు శ్రీనివాస్ సుమారు 100 పాలసీలతో 50 లక్షల రూపాయల ప్రీమియం చేయడం రికార్డు అని అన్నారు, ఎస్బిఐ లైఫ్ పాలసీదారుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పాలసీలు రూపొందిస్తుందని అందువల్ల ప్రజల్లో ఎస్బిఐ లైఫ్ పై నమ్మకం పెరిగిందని అన్నారు. పాలసీదారులకు సేవలు అందించడంలో హుజురాబాద్ బ్రాంచ్ ముందంజలో ఉందని అన్నారు ప్రజలు భీమా కోసం, ఇన్కమ్ టాక్స్ కోసం, భవిష్యత్తు అవసరాల కోసం, పిల్లల చదువుల కోసం,ఎస్బిఐ లైఫ్ లో పాలసీలు చేయాలని ఆయన కోరారు. అత్యధిక పాలసీలు చేసిన కొత్తగట్టు శ్రీనివాసును వారి ఇంటికి విచ్చేసి కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే హుజురాబాద్ బ్రాంచ్ పురోగతి సాధిస్తున్నందుకు బ్యాంకు అధికారులను సిబ్బందిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఎస్బిఐ లైఫ్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఈ రవీందర్ రెడ్డి, డివిజనల్ మేనేజర్ జి సుధాకర్, టెరిటరీ మేనేజర్ శ్రీరామోజు నాగేశ్వర్,ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నర్సాపూర్ లో చైతన్య భారతి విద్యా నిలయం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- గురువులను ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థులు**
**- పూర్వ విద్యార్థులను ఆశీర్వదించిన గురువులు**
**- 20 వసంతాల జ్ఞాపకాలు నెమరు వేసుకున్న ఉపాధ్యాయులు విద్యార్థులు**

**కబురు న్యూస్, దినపత్రిక సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:**





మెదక్ జిల్లా నర్సాపూర్ మండల కేంద్రంలో చైతన్య భారతి విద్యా నిలయం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని డిసి బార్ సమావేశ మందిరంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది,ఈ కార్యక్రమానికి 2003 - 2004 సంవత్సరానికి సంబంధించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది,అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులని ఆశీర్వదిస్తూ 20 వసంతాల జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ, క్రమశిక్షణతో మేము చెప్పిన పాఠాలను శ్రద్ధగా విని ప్రయోజకులై ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదించడం జరిగింది,ఉపాధ్యాయులతో విద్యార్థులు కలిసి మమకారంతో సంతోషంగా కార్యక్రమాన్ని నిర్వహించి సంతోషాన్ని పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, ఉపాధ్యాయులు శివరాజ్, చంద్రమోహన్, లక్ష్మీనారాయణ, పృథ్వీరాజ్, బి.శేఖర్, రమేష్, శేష చారి, రవి,నామ్ దేవ్,శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్, ప్రభాకర్, కాజా మైనుద్దీన్,పెంటయ్య, నాగరాజు, పలువురు ఉపాధ్యాయులతో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# జమ్మికుంట బొమ్మల గుడి శివాలయం లో కోటి శివ పంచాక్షరి మంత్ర జపం.....




**కబురు న్యూస్, ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 16.....**



జమ్మికుంట శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మల గుడి జమ్మికుంటలో సోమవారం రోజున అనగా 16 12 2024 ధనుర్మాసంలో మార్గశిర మాసం ఆరుద్ర నక్షత్రం సోమవారం సందర్భంగా అన్నపూర్ణ సేవాసమితి మరియు భవాని భజన మండలి వారి ఆధ్వర్యంలో కోటి శివ పంచాక్షరి మంత్ర జపము అనగా ఓం నమశ్శివాయ అనే జపము ఆలయ అర్చకులు మండలేముల వేణుగోపాల్ శర్మ గారు ప్రారంభించారు ఇది లోక కళ్యాణార్థం ఈరోజు నుండి 7 3 2025 వరకు కోటి జపం పూర్తిచేయాలని సంకల్పం మరియు ఇది స్వామివారు మనకు ప్రసాదించిన వరం ఈ కోటి జప కార్యక్రమం ఈ దీక్ష కార్యక్రమాన్ని అందరం కలిసి దిగ్విజయం చేసి రుద్ర హెూమాన్ని అతి వైభవంగా చేసి శ్రీ విశ్వేశ్వర స్వామి కృపా కటాక్షాలు కలగాలని పొందాలని భగవంతుని ప్రార్థించుచున్నాము ఆలయ కమిటీ సభ్యులు

# వల్బాపూర్ హెూండా ఆక్టివా దగ్ధం కేసు నమోదు..

**- వీణవంక ఎస్సై తోట తిరుపతి..**

**కబురు న్యూస్, ప్రతినిధి, వీణవంక, డిసెంబర్ 16.**



వీణవంక మండలం వల్బాపూర్ గ్రామంలో సోమవారం తెల్లవారుజామున బస్టాండ్ సమీపాన టీఎస్ 03 ఈటు 9913 నంబర్ గల హెూండా ఆక్టివా దగ్ధం కాగా, ప్రమాదవశాత్తు కాలిపోయిందా, లేక ఎవరైనా దగ్ధం చేశారనే , అనుమానంపై గ్రామ కార్యదర్శి కొండా అశోక్ ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేయడం జరిగిందని,వీణవంక ఎస్సై తోట తిరుపతి తెలిపారు.

# స్థానిక సంస్థలో బీసీలకు నలబై రెండు శాతం వాటా కల్పించాలని సత్యాగ్రహ దీక్ష.



**- బిసి ఆజాద్ యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని, సంజయ్ కుమార్.**

**కబురు న్యూస్, /హుజరాబాద్/ ప్రతినిధి:డిసెంబర్ 16.**

హుజురాబాద్ లో సోమవారం రోజు స్థానిక అంబేద్కర్ కూడలి ముందు బిసి ఆజాద్ యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికాల భాస్కర్, రాష్ట్ర కార్యదర్శి సందేల వెంకన్న,రాష్ట్ర కార్యదర్శి,ఇప్పాకాయల సాగర్,జిల్లా కన్వీనర్ చిలక మారి శ్రీనివాస్,ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా ఇట్టి సమావేశానికి బీసీ నాయకులు చందుపట్ల జనార్ధన్ అధ్యక్షత వహించినారు. ఇట్టి సమావేశంలో టిఆర్ఎస్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు జీవీ కృష్ణారావు, కరీంనగర్ మాజీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ టాకు రవీందర్ సింగ్,టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండా శ్రీనివాస్, హుజూరాబాద్ మునిసిపల్ మాజీ చైర్మన్ వడ్లూరి విజయకుమార్,కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ సొల్లు బాబు, టిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ కొలిపాక శ్రీనివాసు,జెడిఎస్ నాయకులు వడ్లూరి వాసు, ఆలేటి రవీందర్,కట్కూరి రాజేందర్,న్యాయవాది ముక్కెర రాజు,కొత్తూరి రమేష్, కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్, ఇంద్ర,ఇమ్రాన్,ఇమ్రాన్ కుమార్, యాదవ్ కుమార్ గౌడ్ మాజీ సర్పంచ్ నిరోషా కిరణ్,ఇతర నాయకులు మాట్లాడుతూ.. కామారెడ్డి లో డిక్లరేషన్ ఇచ్చిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వము రానున్న స్థానిక సంస్థలలో బలహీనవర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించి తమ మాటను నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అదే విధంగా బీసీలకు అన్ని రంగాలలో న్యాయం జరిగే విధంగా ఈనాటి ప్రభుత్వము చేయూతనివ్వాలని కోరినారు. ఈ కార్యక్రమంలో దీక్ష భూమి నాయకులు వి మధుసూదన్ రాజ్ స్టేట్ ప్రధాన కార్యదర్శి, జింఖాల లక్ష్మణరావు,కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్,చింత శ్రీనివాస్,బీసీ నాయకులు సబ్బని రాజేందర్, ఉప్పు శ్రీనివాస్,ఆలేటి రవీందర్,వెన్నం రాజేందర్, సాగర్,కూరపాటి రామచందర్, సదానందం,కళాకారులు రామ్, రాజేశ్వర్,నవీన్,తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీస్తున్న కాంగ్రెస్ సర్కార్...

- పేర్లు..రూపాలను మార్చడంపైనే సీఎం రేవంత్ దృష్టి
- రామగిరి గడ్డపైనే త్వరలో తెలంగాణ వీరవనిత విగ్రహం
- ఎమ్మెల్సీ కవితక్క చేతుల మీదుగా శంఖుస్థాపనకు ఏర్పాట్లు
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**కబురు న్యూస్, రామగిరి డిసెంబర్ 16**

నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షతో సాధించుకున్న తెలంగాణ అస్తిత్వాన్ని కాంగ్రెస్ సర్కార్ దెబ్బతీస్తోందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్టమధూకర్ అన్నారు. సోమవారం రామగిరి మండలం సెంటనరీకాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మలిదశ ఉద్యమాన్ని ముందుకు నడిపించిన గడ్డ రామగిరి గడ్డ అని, ఇక్కడి తెలంగాణ చౌక్ నుంచే సింగరేణి కార్మికులు ఉద్యమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఎప్పుడు జేఏసీ పిలుపునిచ్చినా రామగిరి గడ్డ మీదనుంచే ఈ ప్రాంతానికి తెలంగాణ వాదాన్ని వినిపించారని ఆయన అన్నారు. అయితే తెలంగాణ రాష్ట్రంలో అదికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి ప్రజా పాలనపై దృష్టి పెట్టకుండా పేర్లు,రూపాలను మార్చడంపైనే దృష్టి కేంద్రీకరిస్తున్నాడని ఆయన విమర్శించారు. ఈనాడు తెలంగాణ వీరవనిత తెలంగాణ తల్లి రూపు మార్చి తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని అన్నారు. ఆనాడు తెలంగాణ ఉద్యమంలో రూపుదిద్దుతున్న తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడం విడ్డూరంగా ఉందని, ఎవరైనా గొప్పగా తయారు చేయాలనే ఆలోచన చేస్తారే కానీ పాత పద్దతి అంటూ తల్లిని కూడా అలాగే చూపించడం సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ సర్కార్‌కే సాధ్యమైందన్నారు. ఆనాడు మలిదశ ఉద్యమాన్ని ముందుకు నడిపించిన రామగిరి గడ్డపై తెలంగాణ వీర వనిత విగ్రహా ఆవిష్కరణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ కల్వకుంట కవిత చేతుల మీదుగా త్వరలో విగ్రహ ఆవిష్కరణకు శంఖుస్థాపన చేయనున్నట్లు ఆయన తెలిపారు.కాంగ్రెస్ పార్టీ



అధికారంలోకి రానప్పుడు ఒక తీరు, అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకతీరుగా వ్యవహరిస్తోందని, సింగరేణి కార్మికులనుసైతం వంచించి మోసం చేసిందన్నారు. సింగరేణి సంస్థను పూర్తిగా నిర్వీర్యం చేసి ముందుకు నడుస్తోందన్నారు. ఒకప్పుడు మంథని ప్రాంతంలో జై తెలంగాణ అనేందుకు భయపడే వాళ్లని, అలాంటి ప్రాంతంలోనే ఆనాడు ఉద్యమ సమయంలో రూపుదిద్దుకున్న తెలంగాణ వీరవనిత, తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం జరుగుతుందని, ఎమ్మెల్సీ కవితక్క చేతుల మీదుగా విగ్రహ ఏర్పాటుకు శంఖుస్థాపన కార్యక్రమానికి తెలంగాణవాదులు, సింగరేణి కార్మికులు, బీఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శెంకేషి రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, మాజీ రైతుబంధు అధ్యక్షుడు మెదరబోయిన కుమార్ యాదవ్, పట్టణాధ్యక్షుడు కాపురబోయిన భాస్కర్, గాజుల ప్రసాద్ ,ex mptc దర్ముల రాజసంపత్, రోడ్డ శ్రీనివాస్, ఏగోలపు మల్లయ్య గౌడ్, మట్ట రాజు, కాటా అనిల్, లడ్డు శ్యామ్, రాచకొండ లక్ష్మణ్, చంటి, సాకేత్, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన రేవతి కుటుంబానికి మానవత్వంతో కోటి రూపాయలు ఇవ్వాలి అల్లు అర్జున్ కు విజ్ఞప్తి..

- జాతీయ మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య...

**కబురు న్యూస్, శంకరపట్నం డిసెంబర్ 16**

ముందస్తు సమాచారం ఇచ్చే, సంధ్య థియేటర్ కి అల్లు అర్జున్ వచ్చారని, మీడియాలో చూసాము, అదే నిజమైతే ముందస్తు చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేసిన పోలీసులదే బాధ్యత, వారిపై శాఖపరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య డిమాండ్ చేశారు. పోలీస్ డిపార్ట్మెంట్ డిజిపి, నగర కమిషనర్ స్పందించాలని కోరారు. అల్లు అర్జున్ కుటుంబ సభ్యులు డైరెక్ట్ గా అత్యంత చావు బతుకుల మధ్య ట్రీట్మెంట్ తీసుకుంటున్న శ్రీ



తేజ్ అనే బాలుని, కుటుంబ సభ్యులను ఇప్పటికీ అల్లు అర్జున్ పరామర్శించకపోవడం చాలా బాధాకరమని, సినిమా హీరోలు సినిమాలోనే కష్టాల్లో ఉన్న వారిని ఆదుకునే వారిగానే కాకుండా నిజజీవితంలో కూడా బాధ్యత కుటుంబానికి అండగా నిలవాలని తెలియజేశారు. అల్లు అర్జున్ సినిమా కాబట్టి ఆయనకే వర్తిస్తుందని, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీ తేజ్ కు మెరుగైన వైద్యం అల్లు అర్జున్ సొంత ఖర్చులు తో అందించాలని, మానవత్వంతో రేవతి కుటుంబాన్ని ఆదుకునేందుకు అల్లు అర్జున్ కోటి రూపాయలు ఆర్థిక సాయం అందజేయాలని, అదేవిధంగా నిర్మాతల మండలి మా అసోసియేషన్ కూడా మానవత్వంతో రేవతి ప్రమాదంలో గాయపడిన బాలుడు శ్రీ తేజ్ త్వరగా కోలుకోవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నామని, సినీ ప్రముఖులందరూ బాధిత కుటుంబానికి అండగా నిలవాలని, అంజయ్య విజ్ఞప్తి చేశారు.

## చింతలపల్లె బూత్ అధ్యక్షునిగా తిరుపతిరెడ్డి...



- జిల్లా అధికార ప్రతినిధి సమ్మిరెడ్డి...

**కబురు న్యూస్, :శంకరపట్నం డిసెంబర్ 16**

చింతలపల్లె గ్రామ బూత్ అధ్యక్షునిగా తిరుపతిరెడ్డిని నియామకం చేసినట్లు బిజెపి పార్టీ కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా సమ్మిరెడ్డి మాట్లాడారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం చింతల పల్లె గ్రామంలో బీజేపీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించి బిజెపి పార్టీ బూత్ అధ్యక్షునిగా కట్కూరి తిరుపతిరెడ్డి నీ ఏకగ్రీవంగా సమావేశంలో నియామకం చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య శక్తి కేంద్రం ఇన్చార్జి శెట్టి సంపత్, సీనియర్ నాయకులు రేమిడి రాజిరెడ్డి,కేశవేణి అశోక్,దాసరి తిరుమల్ రెడ్డి,పల్లె శివారెడ్డి,బొంతల తిరుపతి,దాసరి వాసుదేవ రెడ్డి,బొంతల రవి,బొంతల సతీష్,పూదరి మల్లేష్,ఉమ్మెంతల శ్రీనివాస్ రెడ్డి,బొమ్మదేని సతీష్,బొమ్మాడి రాజిరెడ్డి,కేశవేణి సది,బొంతల హరీష్,భువన్ తదితరులు పాలుగొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూపు 2 పరీక్ష

**కబురు న్యూస్, రామగిరి డిసెంబర్ 16.**



తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమీషన్ గత రెండు రోజులుగా మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన గ్రూపు 2 పరీక్ష సోమవారం ప్రశాంతంగా ముగిసింది. రెండవ రోజున ఉదయం మధ్యాహ్నం జరిగిన పరీక్షలో 932 మంది అభ్యర్థులకు గాను 482 మంది హాజరు కాగా 450 మంది గైర్హాజరైనట్టు ప్రిన్స్ పాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి తెలిపారు. పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ పరీక్ష జరుగుతున్న తీరును వరిశీలించారు. అలాగే ప్రత్యేక వరిశీలకులు సురేష్ పరీక్ష నిర్వహణను తిలకించారు. మంథని సిఐ బి రాజు, రామగిరి ఎస్ఐ చంద్రకుమార్ ఆధ్వర్యంలో, రామగిరి పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. అంగవైకలురకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కళాశాల యాజమాన్యం ఏర్పాట్లు చేసింది.

# ఢిల్లీలో సేవరత్న జాతీయ అవార్డు పురస్కారాన్ని అందుకున్న

- ప్రముఖ సంఘ సేవకులు కేజేఆర్ ఫౌండేషన్ అధినేత కొత్వాల్ ఆనంద్ కృష్ణారెడ్డి
- నా సేవలను గుర్తించి అంతర్జాతీయ బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో
- జాతీయ సేవా రత్న అవార్డు పురస్కారాన్ని అందుకోవడం ఆనందంగా ఉంది అన్న
- కేజేఆర్ ఫౌండేషన్ అధినేత ప్రముఖ సంఘ సేవకులు ఆనంద్ కృష్ణారెడ్డి
- సమాజ సేవలో నా వెన్నంటూ ఉంటూ సంపూర్ణ సహకారాన్ని అందించిన
- నా సతీమణి కొత్వాల్ లక్ష్మి ఆనంద్ కృష్ణారెడ్డి నా కుటుంబ సభ్యులకు ఈ అవార్డు అంకితం చేస్తున్న

**కబురు న్యూస్, సంగారెడ్డి జిల్లా డిసెంబర్ 16.**

భారతీయ రాజధాని ఢిల్లీలో అంతర్జాతీయ బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో సేవ రత్న జాతీయ అవార్డు పురస్కారాన్ని నేను తలపెట్టిన సామాజిక కార్యక్రమాలు ప్రజా ఉద్యమాలు నిరుపేద పేద ప్రజలకు అందించిన ఆర్థిక సహాయాన్ని ప్రజా చైతన్య కార్యక్రమాలను తలపెట్టి సమాజ శ్రేయస్సు కోసం నిరంతరంతా ప్రతితపిస్తున్న సామాజిక ఉద్యమ సారధి కె.జె.ఆర్ ఫౌండేషన్ అధినేత కొత్వాల్ ఆనంద్ కృష్ణారెడ్డి కి వివిధ రంగాలలో అనేక ప్రముఖ సేవను అందిస్తున్నందున సేవలను గుర్తించి అంతర్జాతీయ బహుజన సాహిత్య అకాడమీ ప్రతిష్టాత్మకంగా అవార్డును ప్రధానోత్సవం చేయడం జరిగింది. అందులో భాగంగా సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ ప్రాంతానికి చెందిన కేజేఆర్ ఫౌండేషన్ అధినేత ప్రముఖ సంఘ సేవకులు ఆనంద్ కృష్ణారెడ్డి నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం ప్రజా సేవలో ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ పేదల సంక్షేమం అభివృద్ధి తన ఎజెండాగా ప్రజల శ్రేయస్సు తన కర్తవ్యం గా ప్రజల కొరకు అభాగ్యులకు ఆపన్న ఆస్తంగా అన్నా ఆపద అంటే నేనున్నాను మీకు అండగా అంటూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి కొత్వాల్ ఆనంద్ కృష్ణారెడ్డి కి అంతర్జాతీయ బహుజన సాహిత్య అకాడమీసంస్థ ఆనంద్ కృష్ణారెడ్డికి భారతదేశ







రాజధాని ఢిల్లీలో అంతర్జాతీయ బహుజన సాహిత్య అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా ప్రతిష్టాత్మకంగా ఘనంగా సన్మానించి అవార్డు పురస్కారాన్ని ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా జాతీయ సేవా రత్న అవార్డు పురస్కారాన్ని నేను అందుకున్నందుకు గర్వపడుతున్నాను అన్నాడు, ఈ సంతోషంతో పాటు నాలో ఇంకా ప్రజలకు మరింత సేవ చేయాలి అనేటువంటి సంకల్పం పెరిగిందని వారు తెలిపారు. నా వెన్న అంటూ ఉంటూ సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం తలపెడుతున్న సామాజిక కార్యక్రమాలు నిరుపేద పేద ప్రజల కు ఆర్థిక సహాయాన్ని అందిస్తు ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా ముందుకు వెళుతున్న నాకు నా సతీమణి సంపూర్ణ సహకారాన్ని అందిస్తూ నన్ను ప్రోత్సహిస్తూ నేను సాధించిన విజయాలకు పూర్తి సంపూర్ణ సహకారాన్ని అందించిన నా సతీమణికి కొత్వాల్ లక్ష్మి ఆనంద్ కృష్ణారెడ్డి నా కుటుంబ సభ్యులకు సేవారత్న జాతీయ అవార్డును అంకితం చేస్తున్న అన్నారు,నేను తలపెట్టిన సామాజిక కార్యక్రమాలు ప్రజా ఉద్యమాలు నిరుపేద పేద ప్రజలకు అందించిన ఆర్థిక సహాయాన్ని సామాజిక సేవ కార్యక్రమాలను గుర్తించి అంతర్జాతీయ బహుజన సాహిత్య అకాడమీ భారత దేశ రాజధాని ఢిల్లీలో నాకు జాతీయ సేవా రత్న అవార్డు బహుజన సాహిత్య అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, బహుజన సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గౌతమ్ సంస్థ ప్రతినిధులు డా.ఏర్పుల శ్రీనివాస్, సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను, అదేవిధంగా నేను తడి పెడుతున్న సామాజిక ఆర్థికపరమైనటువంటి కార్యక్రమాలను పత్రికలలో టీవీ ఛానల్ లో యూట్యూబ్ ఛానల్ లలో ప్రచురణ చేసి నా సేవలను సమాజానికి ప్రచారం చేస్తున్న నా విజయానికి సంపూర్ణ సహకారం అందించిన పాత్రికేయులకు వివిధ ఛానల్ లో ప్రజలకు పేరుపేరునా అభివందనం తెలియజేస్తున్నాను అన్నారు,

## రసభసగా సాగిన వీణవంక ఫ్యాక్స్ సర్వసభ్య సమావేశం....

- నూతన భవనం, గోదాం త్వరలో ప్రారంభం..
- ఫ్యాక్స్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి..
- ప్యాడి కమిషన్, గన్ని బ్యాగ్స్ పై సభలో ప్రశ్నించిన రఘునాథ్ రెడ్డి...

**కబురు న్యూస్, వీణవంక, డిసెంబర్ 16.**

వీణవంక మండల కేంద్రంలోని సోమవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మార్చ్ 1, 2024 - ఆగస్టు 31,2024 లో జరిగిన లావాదేవీలను, లాభనష్టాలను వివరిస్తూ, అర్ధవార్షిక సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఫ్యాక్స్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షులు వ్యవహరించగా, ఆరు నెలల కాలంలో జరిగిన ఖర్చులు- జమల నివేదికను ఫాక్స్



సీఈవో ప్రకాష్ రెడ్డి చదివి వినిపించారు. అనంతరం రైతులు తమ సందేహాలపై,సమస్యలపై చైర్మన్ తో సభలో చర్చించారు. సోమవారం జరిగిన సర్వసభ్య సమావేశం రసాభసగా మారింది. రిటైర్డ్ టీచర్ ముదిగంటి రఘునాథ్ రెడ్డి గన్ని బ్యాగ్స్ పై ఇంతవరకు వివరణ ఇవ్వలేదని,అది కాకుండా 2018-2024 వరకు 15 సీజన్లో ప్యాడి కమిషన్ 5 కోట్లకు పైగా వచ్చిందని, ఇంతవరకు పాలకవర్గం వివరణ ఇవ్వలేదని, అవకతవకాలపై విచారణ జరిపిన, అధికారి ఇంతవరకు ఏం వివరణ ఇవ్వలేదని, సహకార సంఘ సభ్యులను పాలకవర్గం నిలువున ముంచుతుందని, రైతుల పక్షాన అవసరమైతే నిరాహార దీక్ష చేపడతానని అన్నారు. చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి వివరిస్తూ.. గతంలో అవకతవకలు జరిగిన మాట వాస్తవమేనని, మా హయాంలో జరిగిన వాటికి మా వద్ద లెక్కలు సరిగానే ఉన్నాయని, గన్ని బ్యాగ్స్ పై ప్రతిసారి దుమారం చేయవద్దని, ఐదు సంవత్సరాల కాలంలో సహకార సంఘాన్ని అభివృద్ధి బాటలో తీసుకువచ్చామని, మండల కేంద్రంలో నూతన భావాన్ని నర్సింగాపూర్ లో నూతన గోదాం నిర్మించడం జరిగిందని కొన్ని రోజుల్లో ప్రారంభించుకోవడం జరుగుతుందని, ఘన్ముక్ల లో నాలుగు గుంటల ప్రభుత్వ భూమిని లో నూతన గోదాం నిర్మాణం చేపట్టడానికి,మా వంతు ప్రయత్నం చేస్తానని, ప్రతి సభ్యుని సహకారంతో వీణవంక ప్రాథమిక సహకార సంఘాన్ని ప్రగతి పథంలో నడిపించామని, ఐదు సంవత్సరాలుగా పాలకవర్గానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, డైరెక్టర్లు మేరీ, శ్యాంసుందర్ రెడ్డి, మల్లయ్య,రాములు, సమ్మిరెడ్డి,తిరుమల్, శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రైతులురమేష్,కొమురయ్య,ఇంద్రసేనారెడ్డి,సాహెబ్ హుస్సేన్,రఘునాథ్ రెడ్డి, మధు,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫెడ్ వ్యాఖ్యలే కీలకం




**తొలి 3 రోజులు మార్కెట్లో స్తబ్దతే ఐటీ, సిమెంటు షేర్లకు సానుకూలతలు విశ్లేషకుల అంచనాలు స్టాక్ మార్కెట్ ఈ వారం**

కబురు న్యూస్, డెస్క్ : డిసెంబర్ 16

దేశీయంగా ప్రభావం చూపే వార్తలు లేనందున, భారత స్టాక్ మార్కెట్లు ఈ వారం తొలి 3 రోజులు స్తబ్దుగానే చలించొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. బుధవారం వెలువడే అమెరికా ఫెడరల్ రిజర్వ్ విధాన సమావేశ నిర్ణయాలు మార్కెట్‌కు దిశానిర్దేశం చేయొచ్చని చెబుతున్నారు.ఇటీవలి సమీక్షకు సంబంధించి ఈనెల 20న ఆర్‌బీఐ వెలువరించే వివరాలను గమనించాలి. టోకు ద్రవ్యోల్బణ గణాంకాలతో పాటు విదేశీ, దేశీయ సంస్థాగత పెట్టుబడులూ ప్రభావం చూపుతాయి. నిఫ్టీ-50కి స్వల్పకాలంలో 24,600-24,500 వద్ద మద్దతు, 24,800-24,870 వద్ద నిరోధం కనిపిస్తున్నాయని సాంకేతిక నిపుణులు పేర్కొంటున్నారు.

బ్యాంక్ నిఫ్టీ 55,000 స్థాయిని చేరొచ్చు. స్వల్పకాలానికి బులిష్‌గా ఉండొచ్చు. 53,000, 52,800 పాయింట్లు కీలక మద్దతు స్థాయిలుగా ఉన్నాయి. కోటక్ మహీంద్రా బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్‌లపై విశ్లేషకులు సానుకూలంగా ఉన్నారు.

టెలికాంలో భారతీ ఎయిర్‌టెల్ షేర్లు లాభాలను కొనసాగించొచ్చు. స్టార్‌లింక్ పోటీలోకి వస్తే వినియోగదార్లను కోల్పోవచ్చన్న అంచనాల మధ్య వొడాఫోన్ ఐడియా, రిలయన్స్ ఇండస్ట్రీస్ నష్టపోవచ్చు.

చమురు కంపెనీల షేర్లు చాలా తక్కువ శ్రేణికి లోబడి చలించొచ్చు. ముడి చమురు ధరలను సునిశితంగా పరిశీలించాలి. 2024-25లో బ్యారెల్ ధర 80-85 డాలర్లుగా ఉండొచ్చన్నది క్రిసిల్ అంచనా.

ఔషధ కంపెనీల షేర్లు స్తబ్దుగా కదలాడొచ్చు. కొన్ని ఔషధ కంపెనీల ఆవిష్కరణలు ఆలస్యమవుతుండడంపై ఆందోళనలు ఇందుకు నేపథ్యం. అమెరికా కొత్త ప్రభుత్వ విధానాలపై స్పష్టత వచ్చాకే, ఈ రంగ షేర్ల కదలికలు చురుగ్గా ఉండొచ్చు.

దేశీయంగా సానుకూల వార్తలేవీ లేకపోవం, షేర్ల ధరలు అధికంగా ఉండడంతో వాహన, వాహన విడిభాగాల తయారీ కంపెనీల షేర్లు స్థిరీకరణను కొనసాగించొచ్చు. నిఫ్టీ ఆటోకు 24,200 వద్ద తక్షణ నిరోధం ఎదురుకావొచ్చని అంచనా.

పండగ సీజను అనంతరం గిరాకీ మెరుగుపడొచ్చన్న అంచనాలుండడంతో సిమెంటు కంపెనీలపై విశ్లేషకులు 'బులిష్'గా ఉన్నారు. ఒక్కసారి గిరాకీ పుంజుకుంటే, సిమెటు ధరలను కంపెనీలు పెంచే అవకాశం ఉంటుంది.

వరుసగా మూడో వారమూ ఐటీ కంపెనీల షేర్లు రాణించే అవకాశం ఉంది. అమెరికా ఫెడ్ మరో 0.25% మేర రేట్లను తగ్గించే నిర్ణయాన్ని బుధవారం ప్రకటించొచ్చన్న అంచనాలు ఇందుకు నేపథ్యం. ఈ ప్రభావం ఇప్పటికే పడినందున లాభాలు పరిమితంగానే ఉండొచ్చు.

లోహ కంపెనీల షేర్లు ఒక శ్రేణిలోనే చలించొచ్చు. చైనా ఆర్థిక వ్యవస్థను పరిగణనలోకి తీసుకుంటే, లోహ ధరలు మెరుగుపడడానికి మరిన్ని త్రైమాసికాల సమయం పట్టొచ్చు. ఇటీవలి వారాల్లో పెద్దగా పనితీరును ప్రదర్శించని ఎఫ్‌ఎమ్‌సీజీ షేర్లు బలహీనంగానే కదలాడొచ్చు. కంపెనీ యాజమాన్యాల నుంచి సానుకూల వ్యాఖ్యలు వచ్చేవరకు స్వల్పకాలంలో ఎటువంటి రికవరీ కనిపించకపోవచ్చు.

మూలధన వ్యయాల్లో భారీ పెరుగుదల ఉంటుందన్న అంచనాల మధ్య యంత్రపరికరాల కంపెనీల షేర్లు రాణించే అవకాశం ఉంది. ఎల్ అండ్ టీ, హెచ్‌జీ ఇన్‌ఫ్రా, హిటాచి ఎనర్జీ, అశోక్ లేలాండ్, ఓల్టయాంప్ ట్రాన్స్‌ఫార్మర్స్‌లను పరిశీలించొచ్చు.

## యూపీఐపై క్రెడిట్ లైన్ ఎలా వాడుకోవాలో తెలుసా?

కబురు న్యూస్, డెస్క్ : డిసెంబర్ 16

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ).. తమ తాజా ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షలో యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ)పై కస్టమర్లకు 'ప్రీ-శాంక్షన్డ్ క్రెడిట్ లైన్' సౌకర్యాన్ని కల్పించేందుకు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులకూ అనుమతిచ్చింది. నిజానికి గత ఏడాది సెప్టెంబర్‌లోనే యూపీఐపై క్రెడిట్ లైన్ సదుపాయం మొదలైంది. అయితే ఇప్పటిదాకా షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకుల్లోనే ఆ సేవలు అందుబాటులో ఉన్నాయి. కానీ ఇప్పుడు చిన్నతరహా బ్యాంకులైన స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులకూ ఆర్బీఐ ఈ వీలు కల్పించింది. ఈ నిర్ణయం యూపీఐ యూజర్లకు మరింత కలిసి రానున్నది. త్వరలోనే ఇందుకు సంబంధించి స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులకు విధివిధానాలను ఆర్బీఐ ప్రకటించనున్నది. కాగా, అసలు ఈ యూపీఐపై 'ప్రీ-శాంక్షన్డ్ క్రెడిట్ లైన్' అంటే ఏమిటి? ఎలా ఈ సౌకర్యాన్ని రుణగ్రహీతలు పొందవచ్చో తెలుసుకుందాం.

నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ) వివరాల ప్రకారం 'ప్రీ-శాంక్షన్డ్ క్రెడిట్ లైన్ ఆన్ యూపీఐ' అనేది ఆర్బీఐ విజన్‌కు అనుగుణంగా అభివృద్ధిపర్చిన ఓ సరికొత్త ఆర్థిక వెసులుబాటు. దీనిద్వారా బ్యాంకుల నుంచి వ్యక్తులు, వ్యాపారులు తక్షణ రుణాలను పొందవచ్చు. యూపీఐ ద్వారా లావాదేవీల



కోసం ఈ రుణాలను వెంటనే వినియోగించుకోవచ్చు. అయితే యూపీఐ యాప్స్ ద్వారా క్రెడిట్ లైన్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలనుకుంటే ముందు గా మీకు సేవింగ్స్ ఖాతా (యూపీఐ యాప్స్‌కు లింకై ఉన్న సేవింగ్స్ అకౌంట్) గల బ్యాంక్ నుంచి ఆమోదం పొందాలి. ఇందుకోసం ఓ అప్లికేషన్‌ను బ్యాంక్‌లో సమర్పించాలి. అప్పుడు బ్యాంక్ మీ అర్హత, ఆదాయం, క్రెడిట్ స్కోర్, రుణ చరిత్రను పరిశీలిస్తుంది. ఈ క్రమంలో ఆదాయం, గుర్తింపు, చిరునామా, ఇతరత్రా అవసరమైన డాక్యుమెంట్లను బ్యాంక్‌కు సమర్పించాల్సి ఉంటుంది. అన్నింటినీ పరిశీలించిన తర్వాత బ్యాంక్ ఆమోదిస్తే మీకు క్రెడిట్ లైన్ సౌకర్యం లభిస్తుంది. అవసరం ఉన్నప్పుడు దీన్ని ఉపయోగించుకోవచ్చు.

ఎలా లింక్ చేసుకోవాలి?

ఎన్పీసీఐ వెబ్‌సైట్ ప్రకారం తొలుత గూగుల్ ప్లే స్టోర్ నుంచి యూపీఐ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఒకవేళ మీ స్మార్ట్‌ఫోన్‌లో ఇప్పటికే ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం తదితర యూపీఐ యాప్‌లు ఉన్నట్టైతే మళ్లీ ఏ డౌన్‌లోడ్‌లూ అవసరం లేదు. ఉదాహరణకు ఫోన్‌పేలోకి లాగిన్ అయిన తర్వాత పైన కుడివైపు చివర్లో కనిపించే రౌండ్ బాక్స్‌లో ఉన్న కొశ్చన్ మార్క్‌పై క్లిక్‌చేస్తే ఓ కొత్త పేజీ ఓపెన్ అవుతుంది. అందులో ప్రొఫైల్ అండ్ పేమెంట్స్ ఆప్షన్ ఉంటుంది. దానిపై క్లిక్‌చేసి పేమెంట్స్ మెథడ్స్‌ను ఎంచుకోవాలి. అందులో మీకు యూపీఐ క్రెడిట్ లైన్ ఆప్షన్ ఉంటుంది. దాన్ని ఎంచుకొంటే మీకు క్రెడిట్ లైన్ సౌకర్యాన్ని కల్పించిన బ్యాంక్ కనిపిస్తుంది. దానిపై క్లిక్‌చేసి పిన్ నెంబర్ ద్వారా పేమెంట్స్‌ను పూర్తి చేయవచ్చు. అలాగే అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, ఫోన్‌పే తదితర యాప్‌ల ద్వారా కూడా బై నౌ-పే లేటర్ సదుపాయాలు లభిస్తున్నాయి.గుర్తుంచుకోండి..ఈ క్రెడిట్ లైన్ రీపేమెంట్స్.. బ్యాంకునుబట్టి ఒక్కో రకంగా ఉంటాయి. అలాగే మీ ఖాతాలో నగదు నిల్వలు లేకపోయినా రుణం ద్వారా మీ అవసరాలను యూపీఐ పేమెంట్స్‌తో చేసుకుంటున్నందున దీనికి వడ్డీరేట్లు కూడా ఎక్కువే ఉంటాయి. ఇక అప్రమత్తంగా లేకపోతే సైబర్ మోసాలకూ తావుంటుంది.

## మార్కెట్‌లో ప్రతికూల పవనాలు.. నష్టాల్లో ముగిసిన సూచీలు..



కబురు న్యూస్, డెస్క్ : డిసెంబర్ 16

దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లోకి ముగిశాయి. ప్రపంచ మార్కెట్లలో ప్రతికూల పవనాల నేపథ్యంలో మార్కెట్లు ప్రారంభంలోనే నష్టాల్లో మొదలయ్యా. ఈ వారంలో యూఎస్ ఫెడరల్ రిజర్వ్ పాలసీ రేట్‌ని ప్రకటించనున్నది. ఈ క్రమంలో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో మార్కెట్లు నష్టాల్లోకి జారుకున్నాయి. ఉదయం సెన్సెక్స్ క్రితం సెషన్‌తో పోలిస్తే 82,000.31 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 82,116.44 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. 81,551.28 పాయింట్ల కనిష్ఠాన్ని తాకింది. చివరకు 384.55 పాయింట్లు పతనమై.. 81,748.57 వద్ద ముగిసింది.నిఫ్టీ 100.05 పాయింట్లు పతనమై.. 24,668.25 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,220 షేర్లు పురోగమించగా.. 1748 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో టైటాన్ కంపెనీ, టీసీఎస్, హిందాల్కో ఇండస్ట్రీస్, అదానీ పోర్ట్స్, బీపీసీఎల్ టాప్ లూజర్స్‌గా నిలిచాయి. డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, పవర్ గ్రిడ్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ లాభపడ్డాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు 0.5 శాతం చొప్పున పెరిగాయి. సెక్టార్లలో, రియల్టీ ఇండెక్స్ 3శాతం, మీడియా ఇండెక్స్ 1.5 శాతం, పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 0.5 శాతం లాభపడ్డాయి. ఐటీ, మెటల్, ఆయిల్, గ్యాస్ 0.5 నుంచి ఒకశాతం వరకు పతనమయ్యాయి.

## రూ.79 వేల దిగువకు బంగారం.. రెండు సెషన్లలో రూ.4500 తగ్గిన వెండి..!

కబురు న్యూస్, డెస్క్ : డిసెంబర్ 16

వరుసగా రెండో సెషన్‌లో బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.1,150 క్షీణించి రూ.78,350లకు చేరుకున్నది. శుక్రవారం 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.79,500 వద్ద ముగిసింది. 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.1,150 నష్టంతో రూ.77,950 వద్ద ముగిసింది. గత రెండు సెషన్లలో కిలో వెండి ధర రూ.4,500 తగ్గితే, తాజాగా సోమవారం రూ.300 పతనమై రూ.92,500లకు చేరుకున్నది. శుక్రవారం కిలో వెండి ధర రూ.92,800 వద్ద స్థిర పడింది. మార్కెట్లో అనిశ్చితికి తోడు అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైనప్పటి నుంచి బంగారం ధరలు దిగి వస్తున్నాయి.మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో ఫిబ్రవరి డెలివరీ తులం బంగారం ధర రూ.143 పతనమై రూ.77,279లకు చేరుకున్నది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో తులం బంగారం ధర రూ.76,904-రూ.77,295 మధ్య తచ్చాడింది. కిలో వెండి మార్చి డెలివరీ ధర రూ.319 పెరిగి రూ.91,320 వద్ద నిలిచింది. ఇక అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం 2.70 డాలర్లు వృద్ధి చెంది, 2,678.50 డాలర్లు పలికింది. కామెక్స్ సిల్వర్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ వెండి ధర 31.11 డాలర్ల వద్ద స్థిర పడింది.



# సముద్రగర్భంలో ఢీ అంటే ఢీ



కబురు న్యూస్, డెస్క్ : డిసెంబర్ 16

### సబ్‌మెరైన్ కేబుళ్లపై గూగుల్, మెటా భారీ పెట్టుబడులు

### జియో, ఎయిర్‌టెల్‌కు గట్టి సవాలే

అంతర్జాతీయ దిగ్గజాలైన గూగుల్, మెటాలు సముద్ర గర్భ కేబుళ్ల అభివృద్ధి కోసం వేల కోట్ల రూపాయలు కుమ్మరిస్తున్నాయి. భారత్‌లో డేటా సెంటర్ విప్లవం నేపథ్యంలో స్థానిక డేటా దిగ్గజాలైన రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, టాటా కమ్యూనికేషన్స్‌లకు ఈ పరిణామం సవాలు విసరనుందని ఒక ఆంగ్ల వార్త పత్రిక తన కథనంలో పేర్కొంది.

### పెట్టుబడులు.. సామర్థ్యం లెక్క ఇదీ..

2025 తొలి త్రైమాసికం కల్లా ముంబయిలో బ్లూ-రామన్ సబ్‌మెరైన్ కేబుల్ సిస్టమ్‌ను ఆవిష్కరించే పనిలో గూగుల్ ఉన్నట్లు ఆ కథనం పేర్కొంది. 400 మిలియన్ డాలర్ల(దాదాపు రూ.3400 కోట్లు) పెట్టుబడులతో 218 టీబీపీఎస్ సామర్థ్యంతో ఇది రానుంది. ఇందులో ఇటలీకి చెందిన స్పార్కిల్ పెట్టుబడులూ ఉన్నాయి. మరో వైపు మెటా 2 బిలియన్ డాలర్ల సబ్‌మెరైన్ కేబుల్ ప్రాజెక్టుపై పనిచేస్తోంది. 500 టీబీపీఎస్ సామర్థ్యంతో మూడేళ్లలోగా దీనిని పూర్తి చేయనుందని అంచనా. ఈ ప్రాజెక్టు భారత్‌ను వినియోగదారు, ఎంటర్‌ప్రైజ్ ఏఐ మార్కెట్లలో అతిపెద్ద మార్కెట్‌గా నిలుపుతుంది. ఎందుకంటే ప్రారంభంలో 2 బి.డాలర్ల పెట్టుబడులు పెట్టినా.. ప్రాజెక్టు వ్యయం 10 బి.డాలర్ల వరకు చేరొచ్చని అంచనా. ఇక రిలయన్స్ ఇండస్ట్రీస్ కూడా 1 గిగావాట్ ఏఐ డేటా సెంటర్‌ను గుజరాత్‌లో ఏర్పాటు చేస్తోంది. చెన్నైలో మరో డేటా సెంటర్‌ను నిర్వహిస్తోంది. మెటా ప్రాజెక్టు కూడా గుజరాత్ లేదా చెన్నైలోనే ఏర్పాటు కానుందని సమాచారం.

### దేశీయ సంస్థల సామర్థ్య విస్తరణ

రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్‌లు తమ సొంత సబ్‌మెరైన్ కేబుల్ ప్రాజెక్టులైన 2ఆఫ్రికా పెరల్స్, ఇండియాఏషియా-ఎక్స్‌ప్రెస్(ఐఏఎక్స్), ఇండియా-యూరప్-ఎక్స్‌ప్రెస్(ఐఈఎక్స్)ల సామర్థ్యాన్ని 2025 ప్రారంభానికల్లా నాలుగింతలు చేసుకోకున్నాయి. భారత ఆప్టిక్ ఫైబర్ మార్కెట్‌లో ప్రస్తుతం ఎయిర్‌టెల్, టాటా కమ్యూనికేషన్స్‌దే ఆధిపత్యం. రిలయన్స్ జియో కొత్తగా ప్రవేశించినప్పటికీ.. పెరుగుతున్న డేటా గిరాకీకి అనుగుణంగా తన నెట్‌వర్క్‌ను విస్తరిస్తోంది.

# క్షణం ఆలోచించకుండా అంగీకరించా!



కబురు సినిమా డిసెంబర్ 16..

తన కెరీర్‌లో క్షణం ఆలోచించకుండా అంగీకరించిన మొదటి చిత్రం 'ఛావా' అని అంటోంది రష్మిక. 'సూసేకీ అగ్గి రవ్వ మాదిరే ఉంటాడే నా సామి..' అంటూ ఇటీవలే శ్రీవల్లిగా 'పుష్ప 2'తో ప్రేక్షకుల్ని పలకరించిందీమె. ఓవైపు ఈ సినిమా విజయాన్ని ఆస్వాదిస్తూనే.. రాబోయే చిత్రాల కోసం రంగంలోకి దిగుతున్నట్లు తెలిపింది రష్మిక. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. తన రాబోయే సినిమాల విశేషాల్ని పంచుకుంది."ఛావా' కోసం నన్ను వారి ఆఫీస్‌కు పిలిచారు. సినిమా గొప్పగా ఉంటుందని చెప్పారు. కానీ మనసులో దక్షిణాదికి చెందిన నేను మహారాష్ట్ర మహారాణిగా నటించగలనా? అనే ఆలోచన ఉంది. కానీ స్క్రిప్ట్ విన్న వెంటనే నేను ఈ సినిమాకు ఒకే చెప్పడానికి క్షణం కూడా పట్టలేదు. నా జీవితంలో ఇంత తక్కువ సమయంలో ప్రాజెక్టును అంగీకరించడం ఇదే మొదటి సారి" అని అంది.

**ఇది నాకు కూడా వార్తే..**

"ఈసారి 'యానిమల్ పార్క్'తో దర్శకుడు సందీప్ రెడ్డి ఎలాంటి మ్యాజిక్ సృష్టిస్తారోనని నాతో పాటు అభిమానులందరూ ఎదురుచూస్తున్నారు. ఇటీవలే ఈ కథకు సంబంధించిన ఒక విషయాన్ని పంచుకున్నారాయన. అది విన్న వెంటనే నా మనసును కదిలించింది. కచ్చితంగా రాబోయే ఈ సినిమా మరో సెన్సేషన్‌ను సృష్టిస్తుందని అనిపించింది. అభిమానుల అంచనాలు అందుకోవాలంటే.. ఈసారి సందీప్ రెడ్డి ఆటను మరింత వేగంగా ఆడాల్సి ఉంటుంది. ఇటీవలే రణ్‌బీర్ 'యానిమల్'ను మూడు భాగాలుగా రూపొందిస్తున్నామని అన్నారు. ఇది నిజంగా మీతో పాటు నాకు కూడా వార్తే".

**పిల్లలే ఉత్తమ ప్రేక్షకులు..**

"నన్ను కొత్త కోణంలో చూపించబోతున్న మరో చిత్రం 'థామా'. నాకు ఇది పూర్తిగా కొత్త ప్రపంచం. త్వరలో షూటింగ్‌ను ప్రారంభించడానికి సిద్ధమవుతున్నా. ఆదిత్య సర్పోత్దార్ తెరకెక్కిస్తున్న ఈ సినిమా కోసం ప్రత్యేకంగా ఓ ఊహాత్మక ప్రపంచాన్ని సృష్టిస్తున్నారు. ఈ హారర్ కామెడీలో యాక్షన్ ఒక భాగం. ఈ విషయాలే నన్ను ఎక్కువగా ఆకర్షించాయి. ఈ చిత్రంలో చూపించే చాలా విషయాలు వాస్తవంగా ఉన్నాయని నమ్మేలా ప్రేక్షకులను ఒప్పిస్తాయి. దీంతో పాటు నాకు పిల్లల కోసం సినిమాలు తీయడమంటే ఇష్టం. నా దృష్టిలో ఉత్తమ ప్రేక్షకులు పిల్లలే".

**విజయ్ గొంతు విని ఆశ్చర్యపోయా**

నా రాబోయే చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్' నాకో పెద్ద సర్‌ప్రైజ్‌ను ఇచ్చింది. ఇటీవలే విడుదలైన ఈ సినిమా టీజర్‌లో నేను విజయ్ గొంతు విని ఆశ్చర్యపోయా. ఆయన వాయిస్ ఓవర్ ఇస్తున్న విషయం నిజంగా నాకు తెలియదు. కానీ.. విజయ్ గళం ఈ టీజర్‌ను మరింత అందంగా మార్చింది. సినిమా విషయానికొస్తే.. నేను నటిస్తున్న తొలి మహిళా ప్రాధాన్య చిత్రమిది. ఇలాంటి ప్రాజెక్టులో నటించాలనేది ఎప్పటి నుంచో ఉన్న కోరిక. ఈ కథ గురించి ఇప్పుడే ఏమి చెప్పాలనుకోవట్లేదు. కానీ.. ఇందులో నటిస్తున్నందుకు గర్విస్తున్నా ".

**సల్మాన్‌తో సందడి..**

"నేను నటిస్తున్న మొదటి కమర్షియల్ చిత్రం 'సికందర్'. ఈ సినిమాతోనే సల్మాన్‌తో నటించాలన్న కోరిక నెరవేరింది. వృత్తిపరంగానూ.. వ్యక్తిగతంగానూ ఆయన చాలా ప్రత్యేకమైన వ్యక్తి. దేశంలోని ఎంతో మంది స్టార్లలో ఒకరిగా ఉన్నా కూడా.. ఎప్పుడూ వినయపూర్వకంగా ఉంటారు. సెట్లో ఉన్న ప్రతీ ఒక్కరినీ జాగ్రత్తగా చూసుకుంటారు. సల్మాన్‌ను నుంచి ఎన్నో కొత్త విషయాలు నేర్చుకోవచ్చు. తొలిసారి ఆయనతో నేను సందడిని అభిమానులకు

# సీమ బ్యాక్‌డ్రాప్‌తో నిఖిల్ కొత్త సినిమా

కబురు సినిమా డిసెంబర్ 16..

కెరీర్‌లో సరైన బ్రేక్ ఎదురుచూస్తున్న యాక్టర్లలో ఒకరు అక్కినేని అఖిల్. గతేడాది సురేందర్ రెడ్డి దర్శకత్వంలో నటించిన ఏజెంట్ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. ఇప్పటివరకు నటించిన బ్యాక్ టు బ్యాక్ సినిమాలు ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయకపోవడంతో.. అఖిల్ నెక్ట్స్ ఏ సినిమా ప్రకటిస్తాడా.. ? అని ఎదురుచూస్తున్న వారి కోసం కొత్త అప్‌డేట్ తెరపైకి వచ్చింది. అఖిల్ కొత్త ప్రాజెక్ట్ రాయలసీమ బ్యాక్ డ్రాప్‌లో సాగే ప్రేమ కథని తెలుస్తోంది. మురళీ కిశోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ లాంచ్ కూడా పూర్తయినట్టు వార్తలు వస్తుండగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రానికి ఎస్ థమన్ సంగీతం అందించనున్నాడు. అంతేకాదు ఈ మూవీలో డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల అఖిల్‌కు జోడీగా కనిపించబోతుందని.. హెూంబ్యానర్లపై నాగార్జున, నాగవంశీ సంయుక్తంగా తెరకెక్కించనున్నారని ఇన్ సైడ్ టాక్. మురళీ కిశోర్ అబ్బూరు వినరో భాగ్యము విష్ణు కథ చిత్రాన్ని తెరకెక్కించాడు. మరి ఈ డైరెక్టర్ అఖిల్‌కు మంచి బ్రేక్ ఇస్తాడా..? అన్నది తెలియాల్సి ఉంది. అఖిల్ నిశ్చితార్థం జైనబ్ రవ్జీతో నవంబర్ 26న ఘనంగా జరిగింది. వీరి వెడ్డింగ్ వివరాలపై క్లారిటీ రావాల్సి ఉంది.



# కన్నప్ప ఫస్ట్‌లుక్ రిలీజ్

## లాలెట్టన్ (మోహన్ లాల్) కిరాట అనే పవర్‌ఫుల్ రోల్‌లో మోహన్‌లాల్

కబురు సినిమా డిసెంబర్ 16..



ఒకవైపు ఫ్యామిలీ గొడవలతో సతమవుతున్న మంచు ఫ్యామిలీ.. మరోవైపు తమ కలల ప్రాజెక్ట్ కన్నప్పను పూర్తి చేసే పనిలో పడింది. మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. హిస్టారికల్ కం మైథాలాజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి మంచు మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు ప్రముఖుల ఫస్ట్ లుక్‌లను పంచుకున్న చిత్రబృందం తాజాగా మళయాలం స్టార్ నటుడు మోహన్ లాల్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఈ సినిమాలో లాలెట్టన్ (మోహన్ లాల్) కిరాట అనే పవర్‌ఫుల్ రోల్‌లో కనిపించబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది.



# 27న సికిందర్ టీజర్ రిలీజ్

# సల్మాన్ అభిమానులను గుడ్‌న్యూస్

కబురు సినిమా డిసెంబర్ 16..

బాలీవుడ్ స్టార్ యాక్టర్ సల్మాన్ ఖాన్ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం 'సికందర్'. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా 2025 ఈద్ కానుకగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుండగా.. విడుదల తేదీని ప్రకటించాల్సి ఉంది. కాగా అప్‌డేట్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మూవీ లవర్స్ కోసం అదిరిపోయే వార్త బయటకు వచ్చింది. సికిందర్ టీజర్ టైం రానే వచ్చింది. సల్మాన్‌ఖాన్ బర్త్ డే సందర్భంగా డిసెంబర్ 27న సికిందర్ టీజర్ విడుదల చేయనున్నారు. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇంకేంటి మరి సల్లూభాయ్ అభిమానులు డబుల్ సెలబ్రేషన్స్‌కు రెడీగా ఉండండి. ఈ చిత్రంలో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. కాజల్ అగర్వాల్ కీలక పాత్రలో నటిస్తోంది. ఈ చిత్రాన్ని నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా నిర్మిస్తుండగా.. పాపులర్ యాక్టర్ సత్యరాజ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు.సమాజంలోని అవినీతి, నేరాలకు వ్యతిరేకంగా పోరాడే వ్యక్తి కథ నేపథ్యంలో మురుగదాస్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడని బీటౌన్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. ఓ వైపు ఎమోషన్స్‌ను హైలెట్ చేస్తూనే.. మరోవైపు అభిమానులకు గూస్ బంప్స్ తెప్పించే హై ఆక్టేన్ యాక్షన్ సీక్వెన్స్ ఉండబోతున్నాయట.

# మనకు టాలెంట్ ఉంటే ఎలా ఉన్నామన్నది ముఖ్యం కాదు

## తమిళ దర్శకుడు అట్లీపై కామెడియన్ వ్యాఖ్యలు దుమారం

## కామెడియన్‌ను ఏకిపారేస్తున్న నెటిజన్లు

కబురు సినిమా డిసెంబర్ 16..



తమిళ దర్శకుడు అట్లీపై బాలీవుడ్ స్టార్ కామెడియన్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వివాదాస్పదంగా మారాయి. తమిళ దర్శకుడు అట్లీ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. రాజా రాణి సినిమాతో హిట్ అందుకొని తేరి, మెర్సల్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. రీసెంట్ బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్‌తో జవాన్‌తో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. అయితే ఆయన నిర్మాణంలో వస్తున్న తాజా చిత్రం బేబి జాన్. విజయ్ తేరి సినిమాకు రీమేక్‌గా వస్తున్న ఈ సినిమాలో వరుణ్ ధావన్ కథానాయకుడిగా నటిస్తుండగా.. కీర్తి సురేష్, వామిక గబ్బి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా.. కపిల్ శర్మ కామెడీ షోకి హాజరైన ఈ చిత్రబృందానికి ఒక చేదు అనుభవం ఎదురైంది. ఈ షోలో భాగంగా.. కపిల్ శర్మ అట్లీని అడుగుతూ.. "మీరు కథ చెప్పడానికి ఏ స్టార్ హీరో దగ్గరికైన వెళ్లినప్పుడు వాళ్లు అట్లీ ఎక్కడున్నారు అని అడిగారా" అంటూ కపిల్ ప్రశ్నించాడు. అయితే కపిల్ మాటల్లోని ఉద్దేశం అర్థం చేసుకున్న అట్లీ తనదైన శైలీలో గట్టిగా సమాధానమిచ్చాడు. "ఇలాంటి ప్రశ్న నన్ను ఎందుకు అడుగుతున్నారో నాకు అర్థమైంది. ఈ ప్రశ్నకు నా ఆన్సర్ ఒక్కటే. మనకు టాలెంట్ ఉన్నప్పుడు మనం ఎలా ఉన్నాము అనేది పెద్ద విషయం కాదు. నేను ఈ విషయంలో ముందుగా దర్శకుడు ఏఆర్ మురుగదాస్‌కి ధన్యవాదాలు చెప్పాలి. నా దర్శకత్వంలో వచ్చిన రాజా రాణి సినిమాను నిర్మించింది ఆయనే. అతడు నన్ను నమ్మాడు కాబట్టే ఇలా ఉన్నాను. అయితే రాజా రాణి కథతో మురుగదాస్ దగ్గరికి వెళ్లినప్పుడు అతడు నా కథను మాత్రమే చూశాడు తప్ప నా లుక్ ఎలా ఉంది అనేది చూడలేదు. కాబట్టి.. ప్రపంచం కూడా మన పనినే చూడాలి తప్ప.. మన లుక్‌ని బట్టి మనల్ని అంచనా వేయకూడదు". అంటూ అట్లీ చెప్పుకోచ్చాడు. అయితే కపిల్ శర్మ అట్లీ లుక్స్‌పై కామెంట్ చేయడంతో అతడి తీరుపై నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్నారు. కాగా ఈ వీడియోను మీరు కూడా చూసేయండి.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com